KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 19 మే 2026 పేజీలు : 16




మిగతా 2

## అనకాపల్లి - సికింద్రాబాద్ వీక్లీ ఎక్స్ ప్రెస్ ట్రైన్ కు పచ్చజెండా

### సంపద సృష్టిస్తామని చెప్పి

# ప్రజల సంపదను దోచేస్తున్నారు

- ఇంధన ధరల పెంపుపై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నిప్పులు
- చీపురుపల్లి జంక్షన్‌లో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ప్రదర్శన,
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కారు వికలాంగుల పెన్షన్లపై మోసం
- తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.. వినతిపత్రం సమర్పణ




**చీపరుపల్లి, మే 18(మనసులో మాట)..** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలను విచ్చలవిడిగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ఇంధన ధరలకు నిరసనగా సోమవారం చీపురుపల్లి జంక్షన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొత్స సత్యనారాయణ పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తారు.

ప్రజల మనుగడను ప్రశ్నార్థకం చేశారు!

ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "అధికారంలోకి రాకముందు సంపద సృష్టిస్తామని ప్రగల్భాలు పలికిన నాయకులు, నేడు ప్రజల సంపదను దోచుకుంటున్నారు. - మిగతా వార్త 2లో



## పెట్రోల్, డీజిల్ ధరలు
## తక్షణమే తగ్గించాలి

**గాడిదను మోటార్ బైక్‌గా మార్చి వైఎస్ఆర్‌సీపీ వినూత్న నిరసన**

- మిగతా వార్త 2లో




### ఈ నెల 20న కొయ్యూరులో
## మందుల షాపులు బంద్

**కొయ్యూరు మే 18 (మనసులో మాట):** ఈనెల 20న కొయ్యూరు మండలంలోని మందుల షాపుల యజమానులు బంద్ నిర్వహించడం జరుగుతుందని చింతపల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్తిబాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం కొయ్యూరు మండలంలోని మందుల షాపుల యజమానులు సమావేశమై బుధవారం తలపెట్టవలసిన బంద్ గురించి చర్చించుకున్నారు. ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాలరాస్తున్న ఆన్లైన్ ఔషధ విక్రయానికి వ్యతిరేకంగా ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కనుక వినియోగదారులు విషయం అర్థం చేసుకోవాలని వారు కోరారు. - మిగతా వార్త 2లో



### సామాన్యుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా
# కార్యాచరణ ఉండాలి

- దిశా సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్
- భాగస్వామ్యమైన ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కలెక్టర్, వివిధ విభాగాల అధికారులు
- జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- ఎంపీ, ఎమ్మెల్యేల సూచన

**అనకాపల్లి ప్రతినిధి, మే 18 (మనసులో మాట ) :** జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సామాన్యులు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహిస్తూ వారికి కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని, విభిన్న చర్యలు చేపడుతూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వాటి - మిగతా వార్త 2లో



### ఇంధన పొదుపుకు
## కలెక్టర్ సరికొత్త బాట

**సైకిల్‌పై కలెక్టరేట్ కు కలెక్టర్**

- మిగతా వార్త 2లో



## ప్రజల సంపదను దోచేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి నిత్యావసరాల నుంచి ఇంధన ధరల వరకు ప్రతి వస్తువుపై అడ్డగోలుగా ధరలు పెంచుకుంటూ పోతూ సామాన్యుడి మనుగడను ప్రశ్నార్థకం చేశారు" అని మండిపడ్డారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల రైతులు, కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు బతుకలేని పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మోసపూరిత హామీలు.. రెండేళ్లయినా అందని వికలాంగుల పెన్షన్లు!**

కూటమి ప్రభుత్వం చెప్తున్నవన్నీ అబద్ధాలేనని, ఇచ్చిన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ప్రజలను నట్టేట ముంచారని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా, ఇప్పటివరకు వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం అత్యంత బాధాకరమని, ఈ ప్రభుత్వానికి మానవత్వం లేదని దుయ్యబట్టారు.

కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు..

ఈ నిరసన కార్యక్రమం అనంతరం బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చీపురుపల్లి మండల రెవెన్యూ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రూపొందించిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మన్ శోభా స్వాతిరాణి, చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, మరియు వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఈ నెల 20న కొయ్యూరులో

## మందుల షాపులు బంద్

- మొదటి పేజీ తరువాయి ఈ కార్యక్రమంలో దత్త సాయి మెడికల్స్ గంగిశెట్టి రామయ్య, సత్య మెడికల్స్ సత్యనారాయణ, శ్రీ విజయ వాసవి మెడికల్స్ గంగిశెట్టి రామకృష్ణ, కృష్ణ మెడికల్స్ సూర్యారావు, జిఎస్ మెడికల్స్, విష్ణు సాయి మెడికల్స్, కడారి మెడికల్స్, న్యూ ఉదయ్ మెడికల్స్ ,రాజేశ్వరి మెడికల్స్ యజమానులు పాల్గొన్నారు.

### ఇంధన పొదుపుకు

## కలెక్టర్ సరికొత్త బాట

### సైకిల్‌పై కలెక్టరేట్ కు కలెక్టర్

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 18 : పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ సరికొత్త ఆదర్శాన్ని చాటారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన తన బంగ్లా నుండి కలెక్టరేట్ వరకు సైకిల్‌పై ప్రయాణించి, అధికారుల్లో స్ఫూర్తిని నింపారు.

కలెక్టరేట్‌లో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కలెక్టర్ ఈ విధంగా సైకిల్‌పై రావడం అందరినీ ఆకట్టుకుంది. పర్యావరణహిత జీవనశైలిని ప్రోత్సహించడంలో భాగంగా కలెక్టర్ స్వయంగా సైకిల్ తొక్కుతూ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కలెక్టరేట్ హాల్‌లో ఏర్పాటు చేసిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో పాల్గొని, అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం, ఇంధనాన్ని పొదుపు చేయడం మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వీలైనంత వరకు కాలుష్య రహిత రవాణా మార్గాలను ఎంచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

### సామాన్యుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా

# కార్యాచరణ ఉండాలి

- మొదటి పేజీ తరువాయి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాలని, విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. పథకాల అమలు కొరకు కేంద్రం నుంచి వస్తున్న నిధులను సమృద్ధిగా వినియోగించాలని, లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాల తీరు తెన్నులు, సమస్యలు, ఎదురవుతున్న సవాళ్లు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం సాయంత్రం జరిగిన దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ/జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానటరింగ్ కమిటీ) సమావేశంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యనారాయణమూర్తి, కొణతాల రామకృష్ణ, కె ఎస్ ఎన్ ఎస్ రాజు లతో కలిసి ఎంపీ సీఎం రమేష్ వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ క్రమంలో జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ లభ్యత, వినియోగంతో పాటు 31 విభాగాల పరిధిలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, జల్ జీవన్ మిషన్, నేషనల్ హైవేస్, సోలార్ లైటింగ్, నేషనల్ హైవేస్, అగ్రికల్చర్, టెలికం సేవలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్, ఐసిడిఎస్, ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన, ప్రధాన మంత్రి మాతృవంద యోజన, నేషనల్ హెల్త్ మిషన్, పీఎం పోషణ్, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాల తీరు తెన్నులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పలు అంశాల్లో అనుసరించాల్సిన పద్ధతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అధికారులు చూసుకోవాల న్నారు. మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా అక్కడ ప్రజలకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని డీఎస్ఓను ఆదేశించారు. జలజీవన్ మిషన్ ద్వారా జిల్లాల చేపట్టుతున్న కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ఉన్న 68 కిలోమీటర్ల నేషనల్ హైవేస్ కి సంబంధించి వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. రహదారికి ఇరువైపులా సోలార్ లైటింగ్ ఏర్పాటుపై అధికారులకు సూచనలు చేశారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో పూర్తిస్థాయిలో టెలికం సిగ్నల్స్ ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో గత నాలుగైదు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాలు సుమారు 6 లేదా7 లక్షలతో పూర్తి అయ్యే వాటికి నిధులు మంజూరు చేసి భవనాలను పూర్తి చేయాలని సీఈఓ జిల్లా పరిషత్ ను కోరారు. శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యనారాయణమూర్తి, కొణతాల రామకృష్ణ, కే ఎస్ ఎన్ ఎస్ రాజు, సమీక్షలో భాగంగా వివిధ అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. చివరగా ఈ నెల 7, 8 తేదీలలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా కలెక్టర్ ను సన్మానించిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర శాసనసభ స్పీకర్, శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇదిలావుండగా నాతవరం మండలం శృంగవరం పంచాయతీ ఉత్తమ గవర్నెన్స్ పంచాయతీ కేటగిరీలో 2006 సంవత్సరానికి జాతీయ అవార్డు సాధించినందుకు గాను జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ను ఘనంగా సత్కరించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మన రాష్ట్రం నుండి వివిధ వైకల్యాలు ఉన్న 21 మంది దివ్యాంగ విద్యార్థులు 5364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ను అధిరోహించడం జరిగింది. అందులో మన అనకాపల్లి జిల్లా నుండి ఇద్దరు దివ్యాంగ విద్యార్థులు లెక్కల హరి శ్రీ దుర్గాప్రసాద్ జడ్పీహెచ్ఎస్, జోగంపేట, సిహెచ్ పవన్ కుమార్, జెడ్.పి.హెచ్.ఎస్ కూండ్రం విద్యార్థులు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడం జరిగింది. ఈ సందర్భంగా వారిని శాలువా మరియు సర్టిఫికెట్ మెమెంటాలతో సత్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణమూర్తి, డ్వామా పీడీ, డిఆర్డిఎ పిడి, సిపిఓ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, పోలీస్, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి - సికింద్రాబాద్ వీక్లీ ఎక్స్ ప్రెస్ ట్రైన్ కు పచ్చజెండా

### - అనకాపల్లి రైల్వే స్టేషన్ లో జెండా ఊపి ప్రారంభించిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ సిఎం రమేష్

**అనకాపల్లి ప్రతినిధి, మే 18 (మనసులో మాట ):** అనకాపల్లి రైల్వే స్టేషన్ లో సోమవారం అనకాపల్లి నుంచి సికింద్రాబాద్ వెళ్లే వీక్లీ ఎక్ప్రెస్ ట్రైన్ ను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, కేంద్ర రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, శాసనసభ్యుల పంచకర్ల రమేష్ బాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలి

### - గాడిదను మోటార్ బైక్‌గా మార్చి వైఎస్ఆర్‌సీపీ వినూత్న నిరసన - జగదాంబ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ - సంతకాలతో కూడిన డిమాండ్ పత్రాలు - తహశీల్దార్‌కు అందజేసిన వాసుపల్లి సైన్యం

**విశాఖ సిటీ..మే18( మనసులో మాట)..** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తోందని, పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సారధ్యంలో సోమవారం విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ నిరసనాగ్రహం చేపట్టింది. 29వ వార్డు వైసీపీ అధ్యక్షుడు పీతలవాసు అధ్యక్షతన జగదాంబ జంక్షన్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వినూత్న నిరసన చేపట్టారు. గాడిదను మోటార్ బైక్‌గా తయారు చేసి "ఇక మాకు ఇదే వాహనం"అంటూ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అనంతరం నినాదాలు చేస్తూ నేతలు, కార్యకర్తలు మోటార్ సైకిళ్లపై జగదాంబ జంక్షన్ నుండి చౌట్రీ తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ తదితరులు వాసుపల్లితో కలిసి బైక్‌ను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బైక్‌ను నేలకు బొర్లించి కాళ్లతో తొక్కి నిరసన తెలిపారు. అనంతరం సంతకాలతో కూడిన డిమాండ్ పత్రాలను తహశీల్దార్‌కు అందజేశారు.

వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ"రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం తీవ్ర ఆందోళనకరం. ఈ భారం ప్రతి పేదవాడు, మధ్యతరగతి కుటుంబాలపై పడుతోంది. అబద్ధాలతో అందలం ఎక్కి తెలంగాణ నుండి పాలన చేస్తున్న చంద్రబాబు, లోకేష్ స్పెషల్ ఫ్లైట్‌లో ఎవరి సొత్తుతో తిరుగుతున్నారు?నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగాలు అంటూ చెప్పడం హాస్యాస్పదం. రెండేళ్లు గడిచినా ఒక ఉద్యోగం కూడా ఇవ్వనివారు జిల్లాకు లక్ష ఉద్యోగాలు ఎక్కడి నుండి తెస్తారు? చంద్రబాబు 40 ఏళ్ల అబద్ధాల అనుభవంతో బాపట్ల బీచ్‌ను గోవాకు తలదన్నేలా అభివృద్ధి చేస్తానని ప్రజలను మభ్యపెడుతున్నారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో చంద్రబాబు, లోకేశ్ అధికారంలోకి రాగానే పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని ఇప్పుడు చిత్తశుద్ధితో అమలు చేయాలి. పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తాం.ఇంధన ధరల పెంపుతో రైతాంగం, రవాణా రంగం, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ప్రజల జీవన వ్యయం భారమైంది."ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్, బిపిన్ జైన్, వార్డ్ ప్రెసిడెంట్లు నీలపు సర్వేశ్వరరెడ్డి, పీతలవాసు, దశమంతుల మాణిక్యాలరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ గనగల రామరాజు, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ లింగం శ్రీను, సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు తాడి రవితేజ, ఆకుల శ్యామ్ సువార్త రాజులి తదితర నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలి

**- మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో మాడుగుల ర్యాలీ**






**వి మాడుగుల మే 18 ( మనసులో మాట)..** రాష్ట్రంలో ప్రస్తుతం పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు ను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన మాడుగులలో మాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి.ఎన్నికల హామీల ఉల్లంఘన, గత ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ తమ మ్యానిఫెస్టోలో పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిస్తామని, ప్రజలకు ఊరట కలిగిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించింది. ధరలు తగ్గించకపోగా, ఇంకా పెంచుతూ ప్రజలపై భారంఊ మోపుతోంది. నిత్యావసరాల ధరల పెరుగుదల డీజిల్ రేట్ల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. దీని ప్రభావం నిత్యావసర వస్తువులు, కూరగాయలు,సరుకుల ధరలపై పడుతోంది. సామాన్యుడు బతకడమే కష్టంగా మారిన పరిస్థితి నెలకొంది.రైతులు మరియు కార్మికుల ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కు వినతి పత్రం అందించడం జరిగింది, వైయస్సార్ పార్టీ నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఐదు రోజులుగా ఫైబర్ నెట్ చానల్స్ బంద్...

**- పేద ప్రజలు గగ్గోలు పెడుతున్న పట్టించుకోని ప్రభుత్వం - ఫైబర్ నెట్ పై టిడిపి, వైసిపి దొందుకు దొందే**

**- డిజిటల్ ఇండియాలో మోడీ ఇచ్చిన నిధులతో ప్రారంభం - నాడు అభివృద్ధి చేసిన చంద్రబాబు నేడు కన్నెత్తి చూడని వైనం**

**- ఎన్నికల నిధులకై ఫైబర్ నెట్ ను బలిపశువు చేసిన వైసిపి, టిడిపి పార్టీలు - విశాఖ ఏజెన్సీలో ఫైబర్ నెట్ పై ఆధారపడిన గిరిజనులు**




**అనకాపల్లి రూరల్, మే 18 (మనసులో మాట):** గత ఐదు రోజులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ (ఫైబర్ నెట్) లో చానల్స్ రాకపోవడంతో రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు లబోదిబో అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఫైబర్ నెట్ కు టెక్నికల్ సపోర్ట్, ఇతరత్రా సమకూర్చే వెండర్ కు మధ్య సమస్య తలెత్తడంతో సహకరించుటలేదు దీంతో టీవీ చానల్స్ ప్రసారం కాలేదు. రాష్ట్రంలో లక్షలాది ఇండ్లకు విస్తరించి ఉన్న ఫైబర్ నెట్ లో చానల్స్ రాక మహిళలు, వృద్ధులు మానసిక శోభ గురవుతున్నారు ముఖ్యంగా పిల్లలు వేసవి సెలవులు కావడంతో టీవీ చానల్స్ రాక ఇతర చెడు వ్యసనాల వైపు ఆకర్షితులు అవుతారేమోనని తల్లిదండ్రులు భయాందోళనలు చెందుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పిల్లలకు టీవీ చానల్స్ రాక విద్యార్థులకు సెల్ ఫోన్లు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. టీవీ చానల్స్ రాక పిల్లలను ఎలా సముదాయించాలో తెలియక తల్లిదండ్రులు నరకం చవిచూస్తున్నారు. ఫైబర్ నెట్ కు ఐఏఎస్ వంటి ఉన్నతాధికారులతో బలమైన వ్యవస్థ ఉన్నప్పటికీ ఏం జరుగుతుందో అంతు పట్టట్లేదు. వినియోగదారులు స్థానిక ఆపరేటర్లపై అధిక ఒత్తిడి, దౌర్జన్యాలు చేయడంతో మొబైల్ ఆఫ్ చేసుకుని దాక్కోవలసిన భయంకర పరిస్థితులు ఎదుర్కొంటున్నాడు. మోడీజీ డిజిటల్ ఇండియాలో భాగంగా ప్రతి ఇంటికి నెట్టు సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు జనాభా అనుగుణంగా వందల కోట్లు నిధులు ఇచ్చారు. ఈ నిధులతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వినూత్నంగా ఆలోచించి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజలకు నెట్ తో పాటు టీవీ సౌకర్యం, ల్యాండ్ ఫోన్ సౌకర్యం ఒకే కనెక్షన్ తో వచ్చేటట్టు ప్రణాళికలు రచించి, అప్పటి రాష్ట్రపతి చేతుల మీదగా ఈ ఫైబర్ నెట్ పథకాన్ని ప్రారంభింపజేశారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే ఏకైక పథకం దేశంలో ఏదైనా ఉన్నాది అంతే అది కేవలం ఫైబర్ నెట్ పథకం మాత్రమే అని గుర్తించిన అప్పటి ప్రభుత్వం ఈ పథకాన్ని చాలెంజిగా తీసుకొని, తక్కువ రేట్లకే వివిధ ప్యాకేజీలను అందిస్తూ సుమారు 12 లక్షలు కనెక్షన్స్ చేరుకునేలా అభివృద్ధి చేశారు. ప్రభుత్వం మారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఫైబర్ నెట్ ను మరింత ముందుకు తీసుకు వెళ్తారు అని ఇటు ఆపరేటర్లు అటు రాష్ట్ర ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో సంస్థలో లేని వందలాది మందిని ఉన్నట్టు సృష్టించి, నెలనెలా జీతాలు చెల్లించి భారీ కుంభకోణం జరిగింది. అనాలోచిత విధానాలతో కొన్ని చానల్స్ తొలగించి, ప్యాకేజీ ధరలను కూడా పెంచేసి ప్రజల మీద భారం మోపింది. దీంతో ఫైబర్ నెట్ కనెక్షన్లు సగానికి సగం తగ్గిపోయేలా నాశనం చేశారు. చివరకు వందల కోట్లు కోట్లు సంస్థను భూచిగా చూపి, ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీలు ఇచ్చి ఎన్నికల పండింగు కోసం బ్యాంకులో రుణాలు తెచ్చారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే గత టిడిపి ప్రభుత్వం హయాంలోనూ ఎన్నికల నిధులు వందల కోట్లు బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం మీద రెండు పార్టీలు కూడా ఫైబర్ నెట్ ను తాకట్టు పెట్టి, పేద ప్రజలకు టోపీలు పెట్టి భారీగా పెట్టుబడులు పెట్టిన ఆపరేటర్లను ముంచడంలో దొందుకు దొందు ఒక్కటే అని నిరూపించుకున్నాయని మేధావులు అంటున్న మాట. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ఫైబర్ నెట్ ను అభివృద్ధి చేస్తాము అని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంతో ఆపరేటర్ల యూనియన్లు పలుమార్లు మంత్రులను, లోకేష్ బాబు,సంబంధిత అధికారులను వేడుకున్న ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలలో ఆందోళనకు సిద్ధం కావడమే పరిష్కార మార్గం అని యూనియన్ నేతలు చెబుతున్నారు. అలాగే విశాఖ ఏజెన్సీ గిరిజనుల బాధలు వర్ణనాతీతము. గిరిజన తండాలలో సెల్ ఫోన్ సిగ్నల్ సమస్య వేధిస్తున్నడంతో అందరూ ఫైబర్ నెట్ కనెక్షన్ వేయించుకొని వినోదం, విజ్ఞానం పొందుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాలు, వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఫైబర్ నెట్ ద్వారానే నెట్ సౌకర్యం అందుతుంది. ముఖ్యంగా గిరిజనులకు ఎంతో ప్రీతిపాత్రమైన మోదకొండమ్మ అమ్మవారు జాతర మహోత్సవం రాష్ట్ర పండుగ ఆదివారం నుంచి ప్రారంభమైంది. ఈ పండుగకు సుదూర ప్రాంతాల నుంచి బంధు,మిత్రులు హాజరవుతారు. ఏజెన్సీలో ఫైబర్ నెట్ చానల్స్ రాకపోవడంతో మైదాన ప్రాంతంలో ఇతర నెట్వర్క్ లు అందుబాటులో ఉంటాయి. ఏజెన్సీలో లేకపోవడంతో గిరిజనులు మోదమాంబ అమ్మవారు పండుగ భక్తిశ్రద్ధలతో నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని నిరుపేద గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ముఖ్యమంత్రి కలుగజేసుకొని ఫైబర్ నెట్ ను మరింత అభివృద్ధి చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలని రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు, స్థానిక కేబుల్ ఆపరేటర్లు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



## 20 రోజులుగా సాగుతున్న ఎడం కాలువ పూడిక తీత పనులు పరిశీలించిన గొంతిన శ్రీనివాసరావు

**కశింకోట, మనసులో మాట..** నరసాపురం డ్యాం నుండి , సోమవరం ఏనుగుతుని జంపపాలశీ మీదుగా ఎలమంచిలి పెంచేరువు కు వెళ్లు ఎడమ కాలువ పూడికతీతలు తీయడం గత ఇరవై రోజులుగా జరుగుతున్నది ఈ ఎడమ కాలువను కశింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు సోమవారం ఎడమ కాలువ ను సందర్శించి . కాలువ పనులు చాలా వేగంగా, బాగా పని చేస్తున్నారు అని అలాగే ఈ కాలువ పూడిక తీయ్యటం వల్ల అనకాపల్లి ఎలమంచిలి నియోజకవర్గ రైతులకు చాలా సంతోషంగా ఉన్నారని సంవత్సరానికి మూడు పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుందని నీటి సంఘం ఛైర్మన్ ఉప్పులూరు అప్పలనాయుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి, మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు, నారిపల్లి ప్రసాద్, ఎలమంచిలి నీటి సంఘం ఛైర్మన్ దాడి చంద్రశేఖర్ ,నీటి సంఘం డైరెక్టర్ గొంతిని పెదనాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి ప్రసాద్, బూత్ ఇన్చార్జ్ కొటారు సంతోష్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాడుగుల మోదమ్మ పండుగ పోస్టర్ను విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ



**వి మాడుగుల మే 18 (మనసులో మాట)..** ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం మాడుగుల గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి జాతర పోస్టులను సోమవారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా ఆలయ కమిటీ విడుదల చేసింది. శ్రీ మోదకొండమ్మ వారి జాతరను జూన్ నెల 2వ తారీఖున నిర్వహించనున్నారు ఈ జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్ను మాడుగుల ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మోదకొండమ్మ వారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తాము అన్ని విధాల సహకరిస్తామన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు ఉత్సవ కమిటీ ఛైర్మన్ శ్రీనాథ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గ్రాఫ్ లెటరింగ్ పై అవగాహన



**పాలకొండ, మే 18,మనసులో మాట :** స్థానిక శాఖా గ్రంథాలయం లో వేసవి శిక్షణ శిబిరంలో 21వ రోజు పిల్లలకు డ్రాయింగ్ మాస్టర్ జి .మురళి గ్రాఫ్ లెటరింగ్ నేర్పించారు. దీనివలన పిల్లలు అక్షరాలు గుండ్రంగా రాయడం సులభంగా నేర్చుకుంటారని అన్నారు. ఎక్కువగా పరీక్షలలో పిల్లలు చేతివ్రాత బాగా రాయడం వలన పరీక్షలలో ఎక్కువ మార్కులు సాధిస్తారని తెలిపారు . రేపటి రోజున అట్టలతో బొమ్మలు తయారీ నేర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ మందితో పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ నూకాల నగేష్ కుమార్, రిటైర్డ్ టీచర్ మండల వెంకటరమణ స్థానిక గ్రంథాల అధికారి గణేష్ బాబు పాల్గొన్నారు.



## నాగవంశం సంక్షేమ సంఘ జిల్లా కమిటీ ఎన్నిక

పాలకొండ, మే 18,మనసులోమాట: నాగవంశం సంక్షేమ సంఘం పార్వతీపురం మన్యం జిల్లా(పాలకొండ, సాలూరు) కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకొండలో సోమవారం సమావేశమైన సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తెలికాపు ఉమామహేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా జరజాపు సూర్యనారాయణ(సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా హనుమంతు తమ్మారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులగా కొత్తకరి వెంకట సత్యనారాయణ, బుగత సత్తిబాబు కోశాధికారిగా ఆనాపు జవరాజులతో పాటు ఐదుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు సహాయ కార్యదర్శులు, ఏడుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ఉమాహమేశ్వరరావు, తమ్మారావు మాట్లాడుతూ రాష్ట్ర నాగవంశం కమిటీ ఆదేశాల మేరకు మన్యం జిల్లా ( పాలకొండ పరిసర ప్రాంతాలు నుండి సాలూరు పరిసర ప్రాంతాల వరకు ఉండే నాగవంశీయులు అందరూ) నాగవంశం సంక్షేమ సంఘ సభ్యులు ను పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. నాగవంశం కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేకంగా 'డ్రంకెన్ డ్రైవ్' తనిఖీలు : ఎస్పీ



**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 18 :** జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగుతోపాటు రహదారి ప్రమాదాల నియంత్రణకు 'డ్రంకెన్ డ్రైవ్' ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది బ్లాక్ స్పాట్స్, ముఖ్య కూడళ్ళ వద్ద వాహన తనిఖీలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపిన 90 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసారని, వాహన తనిఖీల్లో ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 200 ఈ-చలానాలను విధించినట్లుగా ఎస్పీ తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు మద్యం సేవించి వాహనాలను నడిపిన వారిపై 1668 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసామని పేర్కొన్నారు. గడిచిన ఆరు నెలలలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన సుమారు 200 మందిని జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. మద్యం సేవించి, వాహనాలను నడుపుతూ పట్టుబడిని వారికి సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించి, రహదారి ప్రమాదాలకు కారకులు కావద్దని, ప్రమాదాలకు గురవ్వద్దని, తమపై ఆధారపడి జీవించే భార్య, పిల్లలు, ఇతరకుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని, ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కౌన్సిలింగు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భద్రత ప్రమాణాలను పాటిస్తూ, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని, రహదారి భద్రత నియమాలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ను వ్యతిరేకస్తూ వైసిపి నిరసన

### - తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



**పాలకొండ, మే18,మనసులో మాట:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెట్రోలు,డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ , మాజీ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి ఆధ్వర్యంలో పాలకొండ పట్టణంలోని ఆర్.టీ.సీ కాంప్లెక్స్ నుంచి పాలకొండ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయ అధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

పెట్రో ధరలు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికం

చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వంలో పెట్రో ధరల మంట. రాష్ట్రంపై పెట్రో భారం రూ. 3,391 కోట్లు

చంద్రబాబు గారి ప్రభుత్వం మరో 'బాదుడే బాదుడు' మొదలుపెట్టింది. సూపర్‌సిక్స్ తరహాలో మరో మోసంతో పచ్చి దగా చేస్తోంది.

అధికారంలోకి వస్తే పెట్రో ధరలు తగ్గిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, అన్నింటిలాగే ఆ విషయాన్ని కూడా గాలికొదిలేసింది.

ఒకవైపు సంక్షేమ,అభివృద్ధి పథకాలు,కార్యక్రమాలు లేవు. గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన అన్ని పథకాలు రద్దు చేయడమే కాకుండా,ఇప్పుడు ఈ తరహా పెట్రో బాదుడే బాదుడుతో వాహనదారులతో పాటు, ప్రజల నడ్డి విరుస్తోంది.

తాజా పెంపుతో రాష్ట్రంలో లీటరు పెట్రోల్ రూ. 113.62, లీటర్ డీజిల్ రూ. 101.24కు చేరింది. రాష్ట్రంలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ఎక్కువగా ఉండటంతో,దేశం మొత్తం మీద ఇక్కడే పెట్రోల్,డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయి.

పెరిగిన ధరల వల్ల పెట్రోల్‌పై రోజూ రూ. 3.29 కోట్లు, డీజిల్‌పై రూ. 6 కోట్లు అధిక భారం రాష్ట్రంలో వాహనదారులపై పడుతుంది.

అలా రాష్ట్ర ప్రజలపై నెలవారీ పెట్రోల్‌పై రూ. 98.7 కోట్లు, డీజిల్‌పై రూ. 180 కోట్ల చొప్పున భారం పడనుంది.

ఆ మేరకు ఏడాదికి పెట్రోల్‌పై రూ. 1,201 కోట్లు, డీజిల్‌పై రూ. 2,190 కోట్ల చొప్పున మొత్తంగా రూ. 3,391 కోట్ల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలు భరించాల్సి ఉంటుందని వారు వాపోయారు.

ఏపీలో పెట్రోల్,డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, వాటిపై రాష్ట్రం వేసే పన్నే అందుకు కారణం అని, టీడీపీ అధికారంలోకి రాగానే పెట్రోల్, డీజిల్‌పై వేసిన పన్నును తగ్గిస్తామని దానివల్ల రాష్ట్రంలో అన్ని ధరలు తగ్గుతాయి అని ఎన్నికల ముందు చంద్రబాబు , నారా లోకేష్ లు ఊదరగొట్టారు. ఇంకా ప్రజలను నమ్మించేందుకు మ్యానిఫెస్టోలో కూడా పెట్టి,ఇప్పుడు మాట తప్పారు. ఇప్పుడు పన్ను తగ్గింపుల ఊసే ఎత్తడం లేదు.

ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు భారీగా పెరిగాయి. ప్రజలంతా పొదుపు పాటించేలా అవగాహన కల్పించాలి. పెట్రోల్, డీజిల్ ఆదా చేయాలి. తక్కువ దూరాలకు సైకిళ్లను వినియోగించాలి. కార్ పూలింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలి. ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. వారంలో ఒకరోజు నో వెహికల్ డే గా పాటించాలి అని చంద్రబాబు మాట్లాడుతున్నారు.

ఇదీ చంద్రబాబు రెండు నాల్కల ధోరణి. మన రాష్ట్రంలో అత్యధికంగా లీటర్ పెట్రోల్‌పై 31 శాతం వ్యాట్‌తో పాటు రూ. 4 ఇంకా.. మరో ఒక్క రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌గా వసూలు చేస్తున్నారు.

అదే విధంగా లీటర్ డీజిల్‌పై 22.25 శాతం వ్యాట్‌తో పాటు రూ. 4 ఇంకా.. మరో రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్ కింద వసూలు చేస్తున్నారు. అధికారంలోకి రాగానే, అవన్నీ తగ్గిస్తామని నాడు హామీ ఇచ్చిన చంద్రబాబు గారు ఆయన కుమారుడు నారా లోకేష్ గారు,ఇప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. అందుకని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి. ఈ విషయంలో అంతా కలిసి రావాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. చంద్రబాబు కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, ఇతర బాదుడు తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ ర్యాలీలో పాలకొండ నియోజకవర్గంకు సంబందించిన నాలుగు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు,మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు,జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు స్థాయిలో ఉన్న పార్టీ అనుభంద విభాగ కమిటీ అధ్యక్షులు,పార్టీ కమిటీ సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### - ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల సంఖ్య పెంచాలి - జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి




**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 18:** జిల్లా లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జిల్లాలోని సమర్ధవంతంగా నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సి ఎస్,డి వో లతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. జిల్లాలో 16 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించే పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. మాస్ కాపీయింగ్ ఆస్కారం లేకుండా చూడాలని పిలుపునిచ్చారు..మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానంలో నిలవటం గర్వ కారణం అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు కు ఇంటర్ బోర్డు సూచనలు మేరకు రెమిడీయల్ క్లాసెస్ ను ప్రతీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పగడ్బశీదిగా నిర్వహించడం వలన, సప్లమెంటరీ పరీక్షల్లో వీటి ప్రభావం ఉంటుందన్నారు..జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలోని సుమారుగా 10 వేలు విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణులు అయిన సందర్భంలో, వీరిలో కనీసం 7,500 మంది విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని డి ఐ ఈ వో వై. నాగేశ్వరరావు ను ఆదేశించారు..వెనుక బడిన విద్యార్థులు పై ప్రత్యేక శ్రద్ద వహించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్టు కలెక్టర్ ప్రకటించారు. ఉచిత టెక్స్ట్ బుక్స్,స్టడీ మెటీరియల్,మధ్యాహ్న భోజన పధకం వంటి ప్రయోజనాలు విద్యార్థులుకు ప్రభుత్వం కల్పిస్తున్న దరిమిళా ప్రవేశాలు సంఖ్య పెంపుతో పాటు,నాణ్యమైన విధ్య అందేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రవేశాలు పొందేలా చూడాలని కోరారు. ఈ విద్యా సంవత్సరశీ లో జిల్లలో ఐఐటీ,నీట్ ప్రవేశ పరీక్షలు నిమిత్తం ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రతిభ గల విద్యార్థులును గుర్తించి అత్యధిక సంఖ్యలో మన్యం జిల్లా నుండి జాతీయ స్థాయి విధ్యా సంస్థల్లో విజయం సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు..ముఖ్యంగా పాఠశాలల స్థాయిలో ప్రతిభ ఆధారంగా విద్యార్థులును ఎ, బి, సి, డి గ్రూపులుగా విభజించినట్టే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ను విభజించి, అభ్యాసన ప్రక్రియలను మెరుగుపరిచేలా చొరవ చూపాలని కోరారు. ఇందుకు ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు సమిష్టిగా బాధ్యత వహించాలన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో అకాడమిక్ అంశాలపై సమీక్షలు తరచుగా నిర్వహిస్తానన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పెరిగేలా, ఇంటర్ స్థాయిలో అధ్యాపకులు చొరవ చూపాలని కోరారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఏ ఒక్క విద్యార్థి డ్రాపౌట్ లేకుండా సహకరించాలని సూచించారు. జిల్లాకు దూర విధ్యా కేంద్రం మంజూరైన తరుణంలో, కళాశాలలకు వెళ్లి చదువుకోలేని విద్యార్థులను, దూరవిద్య కేంద్రంలో చేర్పించేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమం లో జిల్లా ఇంటర్ విధ్యా శాఖ అధికారి వై.నాగేశ్వరావు,డి ఈ సి సభ్యులు ఎస్. రమణ,వి. హరగోపాల్,ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## పెదబయలు లో మోద కొండమ్మ తల్లి జాతర ఉత్సవాల పోస్టర్ విడుదల

**పెదబయలు మే 18 మనసులో మాట :** పెదబయలు మండల కేంద్రము లో గల శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ తల్లి జాతర పండగ మహోత్సవం ఈ నెల 24 నుండి 26 వరకు అంగరంగ వైభవంగా జరుపుటకు గ్రామ పెద్దలు ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కిమంకరి బోంజు బాబు,కార్యదర్శి కోశాధికారి అడికటియ శసిదర్ చంద్రమౌళి అధ్వర్యంలో జాతర పండగ మహోత్సవం పోస్టర్ మోద కొండమ్మ తల్లి ప్రాంగణం లోవిడుదల చేశారు.గ్రామ పెద్దలు జి. సూరయ్య, డి.రాంబాబు,ఎస్. పూర్ణయ్య, పలాసి. కొండబాబు,టీచర్ , పలాసి. తిరుపతి రావు టీచర్ , పి పాల్గుణ విలేకరి రమేష్ చంద్ర మోహన్ పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై నిరసన



**టెక్కలి, మే 18 (మనసులో మాట) :** తెలుగు దేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోగా పెంచడం చంద్రబాబు మోసకారి పరిపాలనకు నిదర్శనమని వైసీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి తిలక్ దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్థానికంగా వైసీపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే పెట్రోల్ డీజిల్ ధరలు ఎక్కువగా ఉండడం, ఏ ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంత ధరలు లేకపోవటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందని, రవాణా వ్యవస్థ పై ఆధారపడి ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర వర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ మోసకారి విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. టెక్కలి నియోజకవర్గం ప్రజల తరుపున పెంచిన ధరలు తగ్గించమని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, వైసీపీ అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొదలాంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**టెక్కలి, మే 18 (మనసులో మాట) :** శ్రీ ఉమాపాలేశ్వర స్వామి మూడవ కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం నుండి టెక్కలి పరిధిలోని గొదలాంలో శ్రీకాకుళం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మొదటగా సీతానగరం – సున్నాపల్లి జట్ల మధ్య రసవత్తరంగా పోటీ జరిగింది. ఈ పోటీలో సీతానగరం జట్టు విజయం పొందింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా బాలు బహుమతి అందుకున్నాడు. 40 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ రసవత్తరంగా సాగుతోంది. ఈ కార్యక్రమం శివాలయం యూత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సొంత సమస్యగా భావించి తక్షణమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 18 :** ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని, సమస్యను అధికారులు తమ సొంత సమస్యగా భావించి, బాధ్యతాయుతంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సామాన్య ప్రజలు, వృద్ధులు, ముఖ్యంగా దివ్యాంగుల నుంచి కలెక్టర్ స్వయంగా వినతులను స్వీకరించారు. వీల్ చైర్‌పై వచ్చిన దివ్యాంగుల వద్దకు కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, అర్జీదారులు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, వారి సమస్యల తీవ్రతను బట్టి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్దేశిత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితిల్లో అర్జీలు రీఓపెన్ కారాదని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని ఉద్బోదించారు. అందిన వినతుల వివరాలు కొన్ని ఇలా ఉన్నాయి.

**సాధారణ దరఖాస్తులు**

పార్వతీపురం మండలం కొత్తవూరులో గల ఎం.పి.పి స్కూలుని మోడల్ ప్రైమరీగా మార్చాలని, అలాగే రేవటిగూడ గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని హెచ్.సోదారం దరఖాస్తును అందజేశారు.తనకు పి.ఎం.కిసాన్ నిధులు మంజూరుచేయాలని గుమ్మలక్ష్మీపురం మండలం కుంబైగూడ గ్రామానికి చెందిన ఎస్.చంద్రశేఖర్ దరఖాస్తును అందజేశారు. పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన రహీమున్నిషా బేగం అర్జీని అందిస్తూ తనకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. వీరఘట్టం మండలం పనసనందివాడకు చెందిన డి.సుకన్య పాత సదరం స్లాట్ రద్దు చేసి కొత్త సదరం స్లాట్ ను బుక్ చేసుకొనుటకు అవకాశం కల్పించాలని కోరారు.

**రెవెన్యూ దరఖాస్తులు**

కొమరాడ మండలం కంభవలస గ్రామానికి చెందిన జి. నాగభూషణరావు తన భూమిని మీ భూమి వెబ్సైట్ లో మ్యూటేషన్ చేయాలని వినతి పత్రం సమర్పించారు.

సీతానగరం మండలం సూరంపేట రెవెన్యూ పరిధిలో ఉన్న కొంతమంది రైతులు భూములలో కొంతభాగం జంఝావతి కాలువ సేకరణ భూమి క్రింద పొరపాటున ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో నమోది అయిందని, తప్పులను సవరించాలని బి.చిట్టి రాజు, రైతులు అర్జీ అందజేశారు.

ఆర్తం గ్రామ రెవెన్యూ పరిధిలో తన తల్లి పేరు మీద ఉన్న 0.50 సెంట్లు భూమిని వేరే వారి పేరు మీద ఆన్లైన్లో చూపిస్తుందని, కావున దాన్ని సరిచేయవలసిందిగా కోరుతూ కొమరాడ మండలం విక్రంపురం నుంచి జి.శివ దరఖాస్తు చేసుకున్నారు.

పార్వతీపురం మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన వై.ఈశ్వరరావు వండాన వెంకటరమణ అనే వ్యక్తి చిత్తగెడ్డను జెసిబితో కప్పి, రెండు ఎకరాల విస్తీర్ణం గల గెడ్డను ఆక్రమణ చేశారని, కావున బాధ్యులపై పూర్తి దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ, అర్జీల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాబోయే 5 రోజులు తీవ్రమైన ఎండలు

### రియల్ టైమ్ గవర్నెన్స్ ప్రత్యేక ప్రకటన - జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 18 :** జిల్లా ప్రజలు రాబోయే ఐదు రోజుల పాటు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రియల్ టైమ్ గవర్నెన్స్ విభాగం హెచ్చరించింది. మే 18, 2026న జారీ చేసిన వాతావరణ నివేదిక ప్రకారం, జిల్లాలోని పలు మండలాల్లో ఉష్ణోగ్రతలు, తేమ తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు.

ప్రమాదకర స్థాయిలో 15 మండలాలు

రాబోయే 5 రోజుల్లో జిల్లాలోని 15 మండలాల్లో హీట్ ఇండెక్స్ (ఉష్ణోగ్రత ప్రభావం) 41డిగ్రీలు నుండి 54డిగ్రీలు వరకు నమోదై, "డేంజర్ కేటగిరీ" కి చేరే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, భామిని, కొమరాడ, వీరఘట్టం, బలిజిపేట, జియ్యమ్మవలస, పార్వతీపురం, గరుగుబిల్లి, పాలకొండ. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండటానికి ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరిబొండాలు, తగినంత నీరు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని వైసిపి నిరసనలు



**ఎలమంచిలి టౌన్, మే18, మనసులో మాట,** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచి ప్రజలపై మరింత భారం మోపిందని వైయస్సార్సీపి రాష్ట్ర సహకార్యదర్శి బొద్దపు ఎర్రయ్య దొర అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని సోమవారం నాడు ఎలమంచిలిపట్నంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం తాసిల్దారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సహ కార్యదర్శి బొద్దపు ఎర్రయ్య దొర మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం రాకమునకు ప్రజల పైన ఎటువంటి భారం మోపుకుంటా అన్ని రకాల సంక్షేమ పథకాలతో ఆదుకుంటామని మాయ మాటలు చెప్పి డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి సామాన్యులపై పెనుబారం మోపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గొట్టుముక్కల శ్రీనివాసరాజు,అర్రేపు గుప్తా ,శంకర్, సేనాపతి రాము, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, ఎవరయ్యా,గణపతి, పిట్టా సత్తిబాబు, ఆడారి సత్య రావు,సర్పంచులు మర్రి రాజు, రాజాన మహాలక్ష్మి, నియోజకవర్గంలో 4 మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సువర్ణముఖి నది పై వంతెనకు శంకుస్థాపన

### - ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర




**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 18 :** పార్వతీపురం నియోజకవర్గం పరిది లో సీతానగరం మండలం బూర్జ గ్రామంలో సువర్ణముఖి నదిపై కొత్త వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ వంతెన కోసం గతంలో చాలా మంది రాజకీయ నాయకులు హామీ ఇచ్చి మర్చిపోయారని గుర్తు చేశారు. తాను చొరవ తీసుకుని వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. సకాలంలో వంతెన పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. బూర్జ గ్రామంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని, తాను వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక అభివృద్ధి పనికి శ్రీకారం చుడతానని చెప్పారు. ఏడాదిలోగా వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు- గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్లు, పక్కా కాలువలు నిర్మిస్తామన్నారు. గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వారు అడిగిన వాటిని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ వంతెన పూర్తయితే బూర్జ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రాకపోకలు ఎంతో సులభతరం అవుతాయి. అనంతరం గ్రామంలో పంచాయతీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చినఅంకలాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దోకల నరహరితోపాటు 100 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం లో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జన్ భాగీదారి జన జాగృతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 18 :** గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా నిర్వహిస్తున్న "జన్ భాగీదారి జన జాగృతి" కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారులు ఆర్ వైశాలి, పవార్ స్వప్నిల్ జకగనాథ్ కలసి సూచించారు. జిల్లాలోని గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా సోమవారం కలెక్టరెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రచారవాహనాన్ని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాల అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్రచార కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

జిల్లాలోని 14 మండలాల్లో గల 333 గ్రామాల్లో ఈ కార్యక్రమంలో జరుగనున్నట్లు తెలిపారు. దీని ద్వారా సుమారు1,90,762 గిరిజన జనాభాకు ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యం, విద్య, పారిశుధ్యం, జీవనోపాధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు కలిసి విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ లక్ష్యాలు సాకారం అవుతాయని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఈ అవగాహన కార్యక్రమం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమం లో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ప్రజలపై పెనుభారం మోపుతున్న పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము




**అచ్చుతాపురం మే 18 మనసులో మాట.** పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల సామాన్యుడిపై ప్రభావం చూపుతుందని అచ్చుతాపురం ఎస్ ఈ జెడ్ లో బైక్ కు తాడు కట్టి లాగి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మాట్లాడుతూ

ప్రస్తుత కాలంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనేది దేశవ్యాప్తంగా ఒక ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఇంధన ధరలు పెరగడం వల్ల కేవలం వాహనదారులే కాకుండా, సమాజంలోని ప్రతి వ్యక్తిపై ఆ ప్రభావం పడుతోందని ఇంధన ధరలు పెరిగినప్పుడు రవాణా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయని దీనివల్ల మనకు నిత్యం అవసరమయ్యే కూరగాయలు, పాలు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతాయిఅని. ఫలితంగా సామాన్య ప్రజల నెలవారీ బడ్జెట్ అస్తవ్యస్తమవుతోంది అన్నారు. ట్రాక్టర్లు, పంపు సెట్ల కోసం డీజిల్ వాడకం వల్ల సాగు ఖర్చు పెరిగి రైతుపై భారం పడుతుందని అన్నారు. ప్రజా రవాణా బస్సు ఛార్జీలు, ఆటో ధరలు పెరగడం వల్ల సామాన్యుడి ప్రయాణం భారంగా మారుతోందని వస్తువుల ఉత్పత్తి మరియు పంపిణీ ఖర్చులు పెరగడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల నియంత్రణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని క్రూడ్ ఆయిల్ ధర బేరల్ 50 పౌండ్లు ఉన్నప్పుడు రేట్లు తగ్గాలి ప్రభుత్వాలు తగ్గించాల్సి వచ్చినప్పుడు రేట్లు తగ్గించకుండా సామాన్యులపై భారం మోపి ప్రభుత్వం కార్పొరేట్లకు పెట్టుబడులు రాబట్టే విధంగా చేశాయని సామాన్యుడి జీవితంలో నిత్యవసర వస్తువుగా మారినటువంటి వాహనాలు వాటికి కావలసిన ఇంధనం ఎంతైనా ప్రజలు కొంటారులే అనే భావంతో ప్రభుత్వాలు ఇష్ట రాజ్యంగా ధరలు పెంచుకుంటూ పోతున్నాయని ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని లేని పక్షాన తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు మన రాష్ట్రంలో దొరికే ఆయిల్ నిక్షేపాలు ప్రవేట్ పెట్టబడుదారులకు కట్టబెట్టి మనకు పొదుపు చర్యలు చేపట్టాలని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లాలం నర్సింగరావు. శ్రీను, సత్యం, రాము ,రాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు ఘోరాలు పై అవగాహన

**ఎలమంచిలి టౌన్, మే18, మనసులో మాట..** మండలంలో షేకిలపాలెం గ్రామంలో సి ఐ ధనంజయ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలు,పిల్లల పైన జరుగుతున్న అత్యాచారాలు, నేరాలు పైన అవగాహన కల్పించారు. శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించి, మహిళలు, పిల్లలపై భద్రతను కట్టుదిట్టం చేయాలని, అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో పెరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సిఐ ధనుంజయ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఎస్సై ఉపేంద్ర, పట్టణ ఎస్ఐ సావిత్రి పోలీస్ సిబ్బంది, శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుంతల పూడ్చి రోడ్డు వేయండి, ప్రజా సంఘాలు



**అచ్చుతాపురం మే 18 మనసులో మాట..** మండలం కేంద్రమైన స్టేట్ బ్యాంకు నుండి భోగాపురం వెళ్లే రోడ్డు లో వాటర్ పైప్ లైన్ కి రోడ్డు తవ్వడం జరిగింది తిరిగి రోడ్డు వేయకపోవడంతో గుంతలు గుంతగా ఉండడంవల్ల ప్రజలు నిత్యం ప్రమాదాలకి గురవుఅవుతూ ఉన్నారు ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు ఐద్వా మండల కన్వీనర్ రొంగలి లక్ష్మి మాట్లాడుతూ అచ్చుతాపురం మండల కేంద్రానికి ఈ రోడ్డు నుంచి ప్రయాణం మడుతూరు అప్పన్నపాలెం జంగులూరు అపార్ట్మెంట్స్ కాలేజీ రెండు స్కూలు విద్యార్థులు ప్రజలు కంపెనీ కార్మికులు వందలాదిమంది ప్రయాణం చేస్తూ వున్నారు గుంతలు కారణంగా ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి ప్రయాణికులకు గాయాలు అవుతున్నాయి కావున సంబంధించి అధికారులు స్పందించి రోడ్డు వేయాలని ప్రజా సంఘాల డిమాండ్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు చుక్క నాగేశ్వరరావు పారిపల్లి సోమునాయుడు ఈ యశోద లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 20న జెడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు

**శ్రీకాకుళం, (మనసులో మాట) మే 18:** జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 20వ తేదీన జెడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్.వెంకటరామన్ ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీ అధ్యక్షుల ఉత్తర్వుల మేరకు మే 20న ఉదయం 10:30 గంటల నుండి వివిధ కమిటీల సమావేశాలు వరుసగా ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటల నుండి 2వ, 4వ, 1వ, 7వ స్థాయీ సంఘాల సమావేశాలు జరుగుతాయని, మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు 6వ సంఘం, సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు 3వ సంఘం, సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు 5వ స్థాయీ సంఘ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆయా కమిటీలకు సంబంధించిన ఎజెండాలను సిద్ధం చేశామని, సభ్యులు, అధికారులు సదరు సమావేశాలకు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని సీఈఓ కోరారు.



### సాగు చేస్తున్న భూమిలో ఉపాధి పనులపై

## ఆర్‌డిఓ కు ఫిర్యాదు

**నర్సీపట్నం రూరల్, మే 18, ( మనసులో మాట) :** అనేక సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటున్న ఇనాం భూమిలో ఉపాధి పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకుడు కన్నూరి సత్యనారాయణ సోమవారం ఆర్డిఓ కు ఫిర్యాదు చేశారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని గొలుగొండ మండలం యల్లవరం పంచాయతీ శివారు రాజుపేట గ్రామానికి చెందిన కాపురస్తు కొన్నూరు సత్యనారాయణ తన భూమిలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నారని ఆ పనులను నిలుపుదల చేయాలని పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం యల్లవరం రెవెన్యూలో సర్వే నంబర్ 15/1బి లో మూడు ఎకరాల ఇనాం భూమిని తాము ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. అయితే ఈనెల 4న చెరువు వద్ద ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు వచ్చిన అధికారులు, వీఆర్పీ, వీఆర్వోలు చెరువులో పనులు చేయకుండా తమ భూమిలోనే పనులు నిర్వహించారని ఆరోపించారు. తమ భూమిలో ఎందుకు పనులు చేస్తున్నారని ప్రశ్నించగా కొంతమంది గ్రామ నాయకులు తమపై మరియు కుటుంబ సభ్యులపై దాడి చేశారని తెలిపారు. భూమికి సంబంధించి హైకోర్టులో కేసు కొనసాగుతోందని చెప్పినప్పటికీ బలవంతంగా పనులు నిర్వహించారని, అనంతరం తమపైనే కేసులు నమోదు చేశారని ఆరోపించారు. కోర్టులో ఉన్న భూమి వివాదం క్లియర్ అయ్యే వరకు తమ భూమిలో ఉపాధి హామీ పనులు నిలిపివేయాలని ఆర్టీవోను కోరుతూ ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ బొంతు రమణ పాల్గొన్నారు.

### సుండ్రుపుట్టు గ్రామంలో

## ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**హుకుంపేట మే 18 మనసులో మాట :** మండలం శోభకోట పంచాయతీ పరిధిలోని సుండ్రుపుట్టు గ్రామంలో సోమవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు హుకుంపేట పశు వైద్యాధికారి డి.కె. చరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడంతో పాటు అనారోగ్యంతో ఉన్న పశువులకు చికిత్స అందించామని చెప్పారు. అలాగే పశువుల నుండి పేడ నమూనాలు, రక్త నమూనాలు సేకరించినట్లు పేర్కొన్నారు. వేసవి కాలంలో పశువుల సంరక్షణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట పశు వైద్య శాఖ సిబ్బంది. శోభకోట సర్పంచ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతూ పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తక్షణం తగ్గించాలి

**- మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**

**- వైసీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహణ - పెట్రో ధరలు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికం**

**- చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో పెట్రో ధరల మంట - రాష్ట్రంపై పెట్రో భారం రూ.3,391 కోట్లు**



**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి మే 18:** రాష్ట్రంలో ఇటీవల పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలను పెంపునకు నిరసనగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం స్థానిక మాజీ శాసనసభ్యులు అలసింగి జోగారావు సారాజ్యంలో వైసీపీ శ్రేణులు సమక్షంలో స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీగా నిరసన ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్కు వినతిపత్రం అందిస్తూ రాష్ట్రంలో ప్రజలపై భారం మోపుతూ వారినీ ఆర్థికంగా మరింత కృంగదీసే విధంగా కూటమి ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం జరిగినది. అనంతరం కలెక్టర్ కార్యాలయం వెలుపల మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో చంద్రబాబు 'మరో మోసం': బయటపడిందన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం మరో 'బాదుడే బాదుడు' మొదలుపెట్టింది అని, సూపర్‌సిక్స్ తరహాలో మరో మోసంతో పచ్చి దగా చేస్తోంది అన్నారు.

అధికారంలోకి వస్తే పెట్రో ధరలు తగ్గిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, అన్నింటిలాగే ఆ విషయాన్ని కూడా గాలికొదిలేసింది అన్నారు.

ఒకవైపు సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు లేవు, గత మా ప్రభుత్వంలో అమలు చేసిన అన్ని పథకాలు రద్దు చేయడమే కాకుండా, ఇప్పుడు ఈ తరహా పెట్రో బాదుడే బాదుడుతో వాహనదారులతో పాటు, ప్రజల నడ్డి విరుస్తోంది అని తీవ్రస్థాయిలో మండి పడ్డారు.

**రాష్ట్రంలోనే అత్యధిక ధర:**

తాజా పెంపుతో రాష్ట్రంలో లీటరు పెట్రోల్ రూ.113.62, లీటర్ డీజిల్ రూ.101.24కు చేరింది. రాష్ట్రంలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ఎక్కువగా ఉండటంతో, దేశం మొత్తం మీద ఇక్కడే పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయి అన్నారు.

పెరిగిన ధరల వల్ల పెట్రోల్‌పై రోజూ రూ.3.29 కోట్లు, డీజిల్‌పై రూ.6 కోట్లు అధిక భారం రాష్ట్రంలో వాహనదారులపై పడుతుంది అన్నారు.

అలా రాష్ట్ర ప్రజలపై నెలవారీ పెట్రోల్‌పై రూ.98.7 కోట్లు, డీజిల్‌పై రూ.180 కోట్ల చొప్పున భారం పడనుంది.

ఆ మేరకు ఏడాదికి పెట్రోల్‌పై రూ.1,201 కోట్లు, డీజిల్‌పై రూ.2,190 కోట్ల చొప్పున మొత్తంగా రూ.3,391 కోట్ల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలు భరించాల్సి ఉంటుంది.

ఎన్నికల ముందు చంద్రబాబు, నారా లోకేష్ మాటలు చూస్తే 'ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, వాటిపై రాష్ట్రం వేసే పన్నే అందుకు కారణం అని, టీడీపీ అధికారంలోకి రాగానే పెట్రోల్, డీజిల్‌పై వేసిన పన్నును తగ్గిస్తామని.. దానివల్ల రాష్ట్రంలో అన్ని ధరలు తగ్గుతాయని ఎన్నికల ముందు చంద్రబాబు, నారా లోకేష్ ఊదరగొట్టారు అని ఇంకా ప్రజలను నమ్మించేందుకు మ్యానిఫెస్టోలో కూడా పెట్టి, ఇక్కడా మాట తప్పారు. ఇప్పుడు పన్ను తగ్గింపుల ఊసే ఎత్తడం లేదు అని చంద్రబాబు మోసపూరిత హామీలతో ప్రజలను నిలువునా ముంచారన్నారు.

**రాష్ట్రంలో వ్యాట్ వాత:**

మన రాష్ట్రంలో అత్యధికంగా లీటర్ పెట్రోల్‌పై 31 శాతం వ్యాట్‌తో పాటు రూ.4 ఇంకా.. మరో ఒక్క రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌గా వసూలు చేస్తున్నారు. అదే విధంగా లీటర్ డీజిల్‌పై 22.25 శాతం వ్యాట్‌తో పాటు రూ.4 ఇంకా.. మరో రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్ కింద వసూలు చేస్తున్నారు అని టీడీపీ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి: అధికారంలోకి రాగానే, అవన్నీ తగ్గిస్తామని నాడు హామీ ఇచ్చిన చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్, ఇప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు.

అందుకని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, ఈ విషయంలో అంతా కలిసి రావాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆయన తెలిపారు.

చంద్రబాబుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, ఇతర బాదుడు తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్టీ పరిశీలకులు మావుడి శ్రీనివాసరావు మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తపిటి ప్రసాదు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, జడ్పీటీసీలు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జీ, బలగ నాగేశ్వరరావు, ఎంపీపీలు మజ్జి శోభారాణి, వైఎస్ ఎంపీపీలు బంకురీ రవికుమార్, వెలిది సాయిరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ బోను గౌరీశ్వరి, వైఎస్ చైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వేశెట్టి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షఫీ, రాష్ట్ర అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శిలు, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్ సభ్యులు, పార్టీ వివిధ హోదాలలో గల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ కింద రూ. 90 కోట్లు నిధులు మంజూరు

**- ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**



**శృంగవరపుకోట,ఎల్ కోట, మే 18: (మనుసులో మాట ):** నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎస్. కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. సోమవారం ఎల్ కోట సంఘం వీధి దగ్గర ఉన్న ఎస్సీ కాలనలో లో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న తాగునీటి సరఫరా పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి, శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జలజీవన్ మిషన్ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గానికి రూ. 90 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రథమంగా రూ. 30 లక్షల అంచనా వ్యయంతో స్థానిక సంఘం వీధి దగ్గర ఉన్న ఎస్సీ కాలనీలో నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, అలాగే ప్రతి ఇంటికీ కొత్తగా కుళాయిల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారాలు చూపుతామని, అధికారులు పనులను నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామ్ ప్రసాద్, ూవీజ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామ కృష్ణ, ూవీజ డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు, వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, యూనిట్ ఇంచార్జీ సంఘం సతీష్ కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రాజేష్, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్ నాయుడు, ఎంపీటీసీ రాయవరపు చంద్ర శేఖర్, ప్రాజెక్ట్స్ ఐజు ఎడ్ల గోవిందరావు, =బొ ఐజు ఖ=ఎ పైడిరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## బొబ్బిలి పురపాలక సంఘంలో 36 వార్డులు

### - ముసాయిదా విడుదల

**బొబ్బిలి, మే 18 (మనసు లో మాట):** బొబ్బిలి పురపాలక సంఘంలో వార్డుల సంఖ్య 31 నుండి 36కు పెరిగింది. 36 వార్డుల ముసాయిదా విభజన ప్రతిపాదనలు 18-05-2026న కమిషనరు ప్రకటన జారీ చేసి విడుదల చేశారు.

పటాలు, సరిహద్దుల వివరాలు పురపాలక సంఘం, తహసీల్దారు, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉన్నాయి.

అభ్యంతరాలు, సూచనలు ఉంటే 18-05-2026 నుండి 24-05-2026 వరకు పని వేళల్లో లిఖితపూర్వకంగా కమిషనరుకు ఇవ్వాలి.

**కొన్ని వార్డుల సరిహద్దులు:**

- వార్డు 1: ఉత్తరం లచ్చయ్యపేట సరిహద్దు, దక్షిణం కురకుల వీధి
- వార్డు 4: ఉత్తరం బైరి సాగరం, దక్షిణం బలిజిపేట రోడ్డు, పడమర ఆకులారెల్లి వీధి
- వార్డు 5: ఉత్తరం బలిజిపేట రోడ్డు, దక్షిణం రెడ్డిక వీధి
- వార్డు 36: ఉత్తరం తోట వీధి, పడమర విజయనగరం రోడ్డు

## బొబ్బిలి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్ని లక్షలు తిన్నారో

### - టిటిడి కళ్యాణమండపం రోడ్డు ఆక్రమించారు

### - సిపిఎం పార్టీ నాయకులు పి. శంకర్రావు



**బొబ్బిలి, మే 18,(మనసులో మాట)..** బొబ్బిలి మున్సిపాలిటీలో అపార్ట్మెంట్స్ అడ్డుగోలు నిర్మాణాలకు లక్షల రూపాయలు అవినీతికి పాల్పడి ప్లాన్ ఎప్రూవల్ ఇస్తున్నారని సిపిఎం పార్టీ నాయకులు పి. శంకర్రావు అన్నారు. టిటిడి కళ్యాణమండపం రోడ్డు సుమారు 50 అడుగులు ఉండేది. ఈ రోడ్ లో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి గతంలో కోటి చెరువు ఆక్రమణకు ప్రయత్నం చేసిన వ్యక్తి అపార్ట్మెంట్ కట్టాడు సుమారు 15 అడుగులు మున్సిపల్ రోడ్డు ఆక్రమించుకొని గేట్లు గచ్చులు వేసుకున్నాడు ఇది చాలక అపార్ట్మెంట్ ఆపోజిట్ టిటిడి కళ్యాణ మండపం గోడ వైపు రోడ్డును కాంక్రీట్ రోడ్డు వేసి బళ్ళు స్టాండింగ్ కు ఆక్రమించాడు. మున్సిపల్ కాలువ మీద నిర్మాణం చేపట్టాడు, అపార్ట్మెంట్ కు ప్రమాదాలు జరిగితే ఉండవలసిన పద్ధతులు ఏవి పాటించలేదు. ఈ విషయమై నేను కమిషనర్ గారికి అపార్ట్మెంట్ అక్రమంగా నిర్మిస్తున్నారని రోడ్డు ఆక్రమించారని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. అపార్ట్మెంట్ ని నిర్మించిన వ్యక్తి దగ్గర ఎన్ని లక్షలు తిన్నారో టీటీడీ కల్యాణ మండపం లో శుభకార్యాలు సందర్భంగా అనేక వాహనాలు రాకపోకలు జరుగుతాయి. ఈ రోడ్డు ప్రధానమైన రహదారి ట్రాఫిక్ సమస్య తీవ్రంగా రాబోతున్నది. బొబ్బిలి మున్సిపాలిటీలో అడ్డుగోలుగా అపార్ట్మెంట్ లకు ఎప్రూవల్ ఇస్తున్న అధికారులు పై ఏసీబీ అధికారులు దర్యాప్తు జరపాలని అన్నారు. బొబ్బిలి మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన ఆర్డీవో గారు జరుగుతున్న అవినీతిపైన సమగ్రమైనటువంటి దర్యాప్తు జరిపించాలని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బొబ్బిలి లో ట్రాఫిక్ సమస్యకు మున్సిపల్ అధికారులు అవినీతి ప్రధాన కారణమని తెలియజేస్తున్నాము. అడ్డగోలు నిర్మాణాలపై కోర్టులో కేసులు వేస్తామని హెచ్చరించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు

**- ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాలు - వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు.**

**- జ్యోతిప్రజ్వలన చేసి, గిరిజన సాంప్రదాయంలో తుడుము కొట్టి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి**



**పాడేరు రూరల్ మే 18 మనసులో మాట..** రాష్ట్ర గిరిజన జాతర పాడేరు ఇలవేల్పు మోదకొండమ్మ అమ్మ వారి జాతర మొదటి రోజు సాంస్కృతిక కార్యక్రమాలను జూనియర్ కళాశాల మైదానం నందు జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ప్రారంభించారు. అమ్మవారి జాతర సందర్భంగా భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంయుక్తంగా జిల్లాలో పిజివిటి, పీఎం జుగా గ్రామాలలో మే 17 నుండి ఈ నెల 25 వరకు వివిధ శిక్షణలు, ఉపాధి కల్పనా కార్యక్రమాలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడానికి జన్ భాగీధారీ అభియాన్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతర ప్రారంభమైనదని మొదటి రోజు భక్తులు అశేషంగా పాల్గొన్నారన్నారు. భక్తులందరికి దర్శనం కల్పించడం జరుగుతుందని, వ్యక్తిగత భద్రతకు అధిక ప్రాధాన్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. అమ్మ వారి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం త్రాగునీరు, ఆహార ఏర్పాట్లు, ఆరోగ్య శిభిరాలు, శానిటేషన్, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, లైటింగ్, జిల్లా అధికార యంత్రాంగం తరపున, ఆలయ ఉత్సవ కమిటీ తరుపున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ అమ్మవారి జాతరను రాష్ట్ర గిరిజన జాతరగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులకు జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర సృజనాత్మక, జానపద కళల అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీగా వస్తున్నారని, అల్లూరి మన్యం గిరులు మోదమాంబ నామస్మరణ, భక్తి పారవైశ్యంతో మారుమోగుతున్నాయన్నారు.

దేశ నలు మూలల నుండి వచ్చిన వివిధ గిరిజన కళాకారులు ప్రదర్శించిన, అరకు, చొంపి కళాకారుల దింసా, చింతూరు ఐటిడిఏ గిరిజన కళాకారుల కొమ్ము కోయ, కే ఆర్ పురం కళాకారుల కొమ్ము రేలా, వివిధ సాంప్రదాయ గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పోలవరం ప్రాజెక్ట్ పరిపాలనా అధికారి, పూర్వ పాడేరు ఐటిడిఏ పివో అభిషేక్, ట్రైకార్ చైర్మన్ కూడ కృష్ణారావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి, పాడేరు ఐటిడిఏ ఏపివో వెంకటేశ్వరులు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ, జిల్లా అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# వేసవిలో దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పట్టణ సీఐ షేక్ గఫూర్ - ఆటో మైక్ ద్వారా పట్టణ పోలీసుల ప్రచారం



**నర్సీపట్నం రూరల్, మే 18, ( మనసులో మాట) :** నర్సీపట్నం పట్టణంలో ఇటీవల జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్ ప్రజలను కోరారు. ఈ మేరకు సోమవారం నర్సీపట్నం టౌన్ పోలీసులు ఆటో మైక్ ద్వారా పట్టణంలోని ప్రతి వీధిలో ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. వేసవి సెలవుల సందర్భంగా ప్రజలు తమ సొంత గ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసుకొని, ఇంట్లో ఎటువంటి బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు లేదా నగదు ఉంచకుండా వెళ్లా లని, అదేవిధంగా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మీ ఇంటి పరిసరాలలో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అన్ని షాప్ ల యజమానులు తమ దుకాణాలలో నైట్ విజన్ సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా అమర్చుకోవాలని, అదేవిధంగా షాపులు మూసివేసే సమయంలో నగదు లేదా విలువైన వస్తువులను షాప్‌లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు వేసవి కాలంలో ఆరుబయట లేదా డాబాలపై నిద్రించేవారు తమ విలువైన వస్తువులు మరియు మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా భద్రపరచుకోవవాలని అనుమానితుల గురించి మీకు ఎటువంటి సమాచారం తెలిసినా లేదా ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గమనించినా వెంటనే నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు వేసవి సెలవుల నేపథ్యంలో తమ ప్రాంగణాలలో సెక్యూరిటీ గార్డులను నియమించుకోవడంతో పాటు సీసీటీవీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని, బంగారు ఆభరణాల దుకాణాల యజమానులు తమ షాపుల వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా అమర్చుకొని 24 గంటల నిఘా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సహకారంతో దొంగతనాల నివారణ మరియు నేర నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహించగలమని ఆయన అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

# ఎమ్మెల్యే చొరవతో గొరకవాని కాలువకు మోక్షం

**అచ్యుతాపురం, మే 18 మనసులో మాట..** అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలోని రైతుల దశాబ్దాల సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎర్రవరం గ్రామ పరిధిలోని గొరికవాని కాలువ పూడికతీత పనుల నిమిత్తం జలవనరుల శాఖ (ఇరిగేషన్ డిపార్ట్మెంట్) ద్వారా రూ. 5 లక్షల నిధులను స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మంజూరు చేశారు.



రైతుల కష్టాలపై తక్షణ స్పందన:

గత కొన్ని సంవత్సరాలుగా గొరికవాని కాలువలో పూడిక పేరుకుపోవడంతో, వర్షాకాలంలో నీరు ముందుకు సాగక కాలువ గట్లు తెగిపోతున్నాయి. దీనివల్ల సుమారు 500 ఎకరాల్లో సాగు చేసిన పంటలు నీట మునిగి, ఏటా రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన గొరికవాని గెడ్డ కాలువ ప్రెసిడెంట్ గుడెల కనకారావు మరియు ఎర్రవరం కూటమి నాయకుడు అగ్గాల భాస్కరరావు స్థానిక రైతుల కష్టాలను, పంట నష్టాల సమస్యను ఎమ్మెల్యే విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు.

రైతుల సమస్యపై ఎమ్మెల్యే తక్షణమే సానుకూలంగా స్పందించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి అత్యవసరంగా రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయించారు. అంతేకాకుండా, వారం రోజుల్లోగా ఈ పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు:

తమ దీర్ఘకాలిక సమస్యను గుర్తించి, నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన గుడెల కనకారావు (గొరికవాని గెడ్డ కాలువ ప్రెసిడెంట్) కూటమి నాయకుడు అగ్గాల భాస్కరరావు ఎర్రవరం గ్రామస్తులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాలువ పూడికతీతతో ఈ ఏడాది పంటలు ముంపునకు గురికావనే ధీమాను వారు వ్యక్తపరిచారు.



## అభివృద్ధి ప్రాజెక్టులకు భూముల
# పరిశీలన

**- భోగాపురం, డెంకాడ మండలాల్లో ఏపిఐఐసీ ఎండి దినేష్ కుమార్ పర్యటన**

**భోగాపురం/డెంకాడ (మనసులో మాట), మే 18 :** వివిధ ప్రతిపాదిత అభివృద్ధి ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి భోగాపురం, డెంకాడ మండలాల్లోని పలు భూములను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయా మండలాల్లో అందుబాటులో ఉన్న భూములు, వాటి ప్రస్తుత స్థితిగతులు, సరిహద్దుల వివరాలను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎస్. సేథు మాధవన్ మ్యాపుల ద్వారా ఎండి దినేష్ కుమార్కు సమగ్రంగా వివరించారు. పారిశ్రామిక ప్రగతికి, రాబోయే ప్రాజెక్టులకు ఏయే భూములు అనుకూలంగా ఉంటాయనే అంశంపై అధికారుల మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. భూముల పరిశీలన అనంతరం, ఎండి దినేష్ కుమార్ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న రన్వే, టెర్మినల్ బిల్డింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డీవో ఎస్.సుధాసాగర్, రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయాల్లో 112 నెంబర్ కు ఫోన్ చేయండి

**- గంట్యాడ ఎస్ ఐ సాయి కృష్ణ**



గంట్యాడ, మే 18 ( మనసులో మాట): అత్యవసర సమయాల్లో 112 నెంబర్ కు ఫోన్ చేయాలని, సోమవారం సాయంత్రం గంట్యాడలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ సాయికృష్ణ సూచించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు గంట్యాడ మండల కేంద్రంలో

సమావేశం నిర్వహించి మహిళలపై జరిగే నేరాలు గురించి, ఎమర్జెన్సీ నెంబర్ల గురించి వివరించే పోస్టర్లు అంటించి మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే నేరాలు గురించి మరియు ఎమర్జెన్సీ నెంబర్ల గురించి వివరించారు . మహిళల సెల్ ఫోన్ లలో అత్యవసర సమయాలలో ఉపయోగపడే శక్తి ఆప్ డౌన్లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయించి ఆ ఆప్ ఎలా వినియోగించాలో అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా గ్రామం లోని మహిళలతో మరియు గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కానిస్టేబుల్ .పాపినాయుడు, మహిళా పోలీస్ కానిస్టేబుల్ లలిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెట్రో ధరల పెంపు కూటమి నిర్వాకమే..!

**- భీమిలి ర్యాలీలో చిన్న శ్రీను ధ్వజం**

**భీమునిపట్నం,మే 18: (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి)..** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గంలో సోమవారం నాడు భారీ నిరసన కార్యక్రమం జరిగింది. భీమునిపట్నంలో నూకాలమ్మ స్టేజ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్సీపీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఆయన కుమార్తె సిరి సహస్ర, నియోజకవర్గ పరిశీలకుడు తైనాల విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ముందుండి నడిపించారు.




ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు, నారా లోకేష్ అధికారంలోకి రాగానే ఆ హామీలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ప్రజలకు ఉపశమనం కల్పించాల్సింది పోయి, 'బాదుడే బాదుడు' పాలనతో సామాన్యులపై మోయలేని భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర 113.62 రూపాయలు, డీజిల్ ధర 101.24 రూపాయలకు చేరడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా వ్యాట్ విధించడం వల్ల దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్లో పెట్రో ధరలు ఉన్నాయని స్పష్టం చేశారు. లీటర్ పెట్రోల్పై 31 శాతం వ్యాట్తో పాటు 4 రూపాయలు అదనపు పన్ను, మరో రూపాయి రోడ్ డెవలప్మెంట్ సెస్ రూపంలో వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. డీజిల్పై 22.25 శాతం వ్యాట్తో పాటు అదనపు భారం వేయడం వల్ల వ్యవసాయరంగం,రవాణా రంగం తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల వల్ల రాష్ట్ర ప్రజలపై ఏడాదికి సుమారు 3,391 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని లెక్కలతో సహా వివరించారు. పెట్రోల్పై రోజుకు 3.29 కోట్లు, డీజిల్ వల్ల 6 కోట్ల మేర ప్రజల సొమ్ము కొల్లగొడుతున్నారని ధ్వజమెత్తారు. అంతర్జాతీయ మార్కెట్ సాకులు చెప్తూ ప్రజలను సైకిళ్ల వాడాలని, కార్ పూలింగ్ చేసుకోవాలని కూటమి నాయకులు మాట్లాడటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలను గాలికొదిలేసి ప్రజలను పీల్చిపిప్పి చేయడం చంద్రబాబు ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని చిన్న శ్రీను విమర్శించారు.

ఈ భారీ నిరసన ర్యాలీలో భీమిలి నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీల సభ్యులు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా ప్రతినిధులు, వార్డు సచివాలయ కమిటీ అధ్యక్షులు, సోషల్ మీడియా కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవీఎంసీ నూతన వార్డులవిభజన పై 8 వ జోనల్ కమిషనర్ ని కలిసిన కూటమి నాయకులు

**గాజువాక(మనసులోమాట )మే 18** అగనంపూడి జోనల్ కమిషనర్ మనిషా త్రిపాఠి ని నూతన వార్డుల విభజనపై కూటమి నాయకులు కలిసిరి. ఈ సందర్భంగా జెడ్స మనిషా త్రిపాటి మాట్లాడుతూ గ్రేటర్ విశాఖపట్నం ను 120 వార్డులు చేస్తూ మెయిన్ కమిషనర్ జారీ చేశారని అగనంపూడి 8 వ జోన్లో 4 వార్డులు నుండి క్రొత్తగా ఒక వార్డు పెరిగిందని దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటె నేటి నుండి మే నెల 24వ తారీఖు వరకు రిప్రజెంటేషన్ ఇవ్వాలని కోరారు. 85 వార్డు మాజీ కార్పొరేటర్ ఇంచార్జ్ ఇల్లపు ప్రసాద్, 85 వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు గరవ సోమశేఖర్, ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి ఉక్కు నిర్వాసితుల కాలనీ గ్రామాలన్న ఒకే వార్డులో ఉంచడం పట్ల హర్షం వ్యక్తమ్ చేసారు.85 వార్డు నూతనంగా 102 వార్డుగా రూపాంతరం చెందిందని. వార్డు భౌగోళికంగా ఒకటిగా ఉన్న జి వి ఎం సి ఎన్నికల్లో అందరూ నివాసము ఉన్న వార్డుల్లోనే ఓటు హక్కు కల్పించాలని కోరుచున్నాము.



అనంతరం 8 వ జోన్లో జోనల్ నూతన వార్డుల 102, 103, 104, 105, 106 వార్డుల సరిహద్దుల డ్రాయింగ్ డిస్ప్లే చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి టీ నాయుడు 85 వార్డు టిడిపి నాయకులు సీరంశెట్టి బాబ్జి, బందారు చందు రమేష్, మొల్లి కోటేశ్వరరావు జనసేన పార్టీ నాయకులు పామల వసంతరావు, లక్ష్మి స్వర్ణ వార్డ్ ప్లానింగ్ కార్యదర్శి భార్గవ ఉక్కు నిర్వాసిత నాయకులు బలి రెడ్డి శీను, విందుల మోహన్రావు పాల్గొన్నారు.



## నర్సీపట్నంలో 20న మెడికల్ షాపుల బంద్

### ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా కెమిస్టుల నిరసన

**నర్సీపట్నం, మే 18 ( మనసులో మాట) :** దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న మెడికల్ షాపుల బంద్‌కు సంబంధించిన వినతిపత్రాన్ని నర్సీపట్నం జోన్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం నర్సీపట్నం ఆర్డీఓ వి.వి. రమణకు అందజేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు సంఘ ప్రతినిధులు కొప్పర్తి బాలసుబ్రమణ్య కుమార్ పద్మనాభుని శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 19వ తేదీ అర్ధరాత్రి నుండి 20వ తేదీ అర్ధరాత్రి వరకు దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు శాంతియుతంగా బంద్ పాటించనున్నట్లు పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కొన్ని ఆదేశాలను రద్దు చేయాలని, అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న నకిలీ మరియు ప్రమాదకర మందుల సరఫరాను పూర్తిగా నిలిపివేయాలని సంఘం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రిస్క్రిప్షన్ ధృవీకరణ లేకుండానే ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలు జరుగుతున్నాయని, భారీ డిస్కౌంట్లతో కార్పొరేట్ సంస్థలు మందుల అమ్మకాలు నిర్వహించడం వల్ల స్థానిక మెడికల్ షాపులు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 12.40 లక్షలకు పైగా మెడికల్ షాపులు ఈ బంద్‌లో పాల్గొననున్నాయని తెలిపారు. సంఘం ప్రధానంగా ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లను నియంత్రించాలని,
ఆన్‌లైన్‌లో నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు సమ్మెకు ముందుగానే తమకు అవసరమైన మందులను కొనుగోలు చేసుకోవాలని సంఘం విజ్ఞప్తి చేసింది.
అత్యవసర పరిస్థితుల్లో మందులు అవసరమైన వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. రోగులకు అత్యవసర మందుల కోసం 9849704156, 9848370820, 9866768651, 9441571463 నంబర్లను సంప్రదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జోన్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వాసు, శ్రీనివాసరావు, రమణ, బద్రి, నారాయణరావు, బుజ్జి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ డైరెక్టర్ గా తిలక్ నియామకం



**విజయనగరం, మే 18 (మనసులో మాట) :** విజయనగరం డీసీసీబీ డైరెక్టర్ గా, ఆప్కాబ్ లో పర్యవేక్షణా విభాగం డిప్యూటీ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్. తిలక్ నియమితులయ్యారు. ఆడిట్, ఇన్స్పెక్షన్స్ లో పట్టు ఉండటంతో పాటు క్రమశిక్షణ కలిగిన ఆఫీసర్ గా బ్యాంకు వర్గాల్లో పేరున్న వ్యక్తి. పశ్చిమ గోదావరి డీసీసీబీ బ్యాంకు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నప్పుడు ఒక సంవత్సరం పాటు అక్కడ సీఈఓ గా పని చేసి మంచి సంస్కరణలు, మార్పులు తీసుకువచ్చిన వ్యక్తి. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, తిలక్ ను విజయనగరం డీసీసీబీకి డైరెక్టర్ గా నియమించమని కొంత కాలం క్రితం ఆప్కాబ్ ను కోరగా, అతన్ని నియమిస్తూ నిన్ననే ఉత్తర్వులు వచ్చాయి. డీసీసీబీని మరింత బలోపేతం చేసే చర్యల్లో ఈ నియామకం కూడా ఒక భాగమని డీసీసీబీ చైర్మన్ నాగార్జున తెలిపారు.

# ఆయిల్, గ్యాస్ సరఫరాపై ఆందోళన వద్దు

### నిరంతర పర్యవేక్షణలో ప్రభుత్వ యంత్రాంగం - అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సిఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, మే 18 (మనసు లో మాట ):** ఇటీవల అంతర్జాతీయంగా నెలకొన్న ఆసియా-పసిఫిక్ యుద్ధ వాతావరణం, ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ (గ్యాస్), డీజిల్, పెట్రోల్ కొరత ఏర్పడుతుందనే వదంతులను నమ్మవద్దని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సీఎం రమేష్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం జరిగిన దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ/జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానటరింగ్ కమిటీ) సమావేశం అనంతరం మీడియాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సిఎం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారు లతో నిర్వహించిన దిశ సమీక్షా సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన మరియు ఇంధన నిల్వలపై సుదీర్ఘంగా చర్చించా మన్నారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 4,35,000 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని, వీరికి సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా, నల్లబజారుకు తరలకుండా, కృత్రిమ కొరత సృష్టించకుండా కఠిన చర్యలు అధికారులు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ధరలను, సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నా మని అన్నారు. దేశంలో మరో నెల రోజులకు సరిపడా ఆయిల్ నిల్వలు ముందస్తుగా అందుబాటులో ఉన్నాయని, నిన్ననే గుజరాత్ తీరానికి మరొక గ్యాస్ షిప్ సురక్షితంగా చేరుకుందని స్పష్టం చేశారు. కాబట్టి ప్రజలు భయాందోళనలతో ఒకేసారి చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా జిల్లాలో జాతీయ రహదారులు, పంచాయతీరాజ్ రోడ్లు, రైల్వే లైన్లు మరియు గ్యాస్ పైప్‌లైన్ పనుల పురోగతిపై చర్చించామని చెప్పారు. జల్‌శక్తి - జలజీవన్ మిషన్ కింద గతంలో జరిగిన కొన్ని పనులలో గందరగోళం నెలకొందని, ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ తో పాటు పిఎమ్‌కెవై వంటి పథకాలు జిల్లాలో విజయవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో "డబుల్ ఇంజన్" సర్కార్ ఉండటం వల్ల కేంద్రం నుంచి అన్ని రకాల పథకాలకు నిధులు, అనుమతులు సులభంగా మంజూరవుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అనకాపల్లి జిల్లాకు వస్తున్న కొత్త పరిశ్రమలకు అవసరమైన రోడ్లు, ఇతర మౌలిక వసతులను ఎలా అనుసంధానం చేయాలి, తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఏ విధంగా మెరుగుపరచాలనే అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు ఎంపీ సిఎం రమేష్ తెలిపారు.

## గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



పార్వతీపురం /విశాఖపట్నం మనసులో మాట ప్రతినిధి , మే 18:రాష్ట్రంలోని గిరిజన ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో రూ. 3.32 కోట్ల వ్యయంతో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన "హీమోగ్లోబినోపథీల సెంటర్ ఆఫ్ కంపిటెన్స్"ను ఆమె అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా ఉన్న సికిల్ సెల్ వ్యాధి నివారణకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

సి ఓ సి ద్వారా లభించే కీలక సేవలు

ప్రత్యేక స్క్రీనింగ్: నవజాత శిశువులకు, గర్భిణీ స్త్రీలకు సికిల్ సెల్ వ్యాధి ముందస్తు గుర్తింపు కోసం ప్రత్యేక స్క్రీనింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.
జన్యు కౌన్సెలింగ్, రక్త మార్పిడి: ఈ కేంద్రం ద్వారా బాధితులకు జన్యు కౌన్సెలింగ్ తో పాటు అవసరమైన రక్త మార్పిడి సేవలను కూడా అందిస్తారు.

సికిల్ సెల్ స్క్రీనింగ్‌లో పురోగతి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గిరిజన ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్తూ, రాష్ట్రంలో జరుగుతున్న స్క్రీనింగ్ ప్రక్రియ వివరాలను మంత్రి వెల్లడించారు, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం లక్ష్య జనాభా 17,11,164 మంది కాగా, ఇప్పటికే 15,21,294 మంది నమోదు పూర్తయింది. ఇప్పటివరకు 14,95,355 మందికి సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేశాం.
ఈ పరీక్షల్లో 21,767 మంది క్యారియర్‌లను గుర్తించగా, 2,285 మంది సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో ముందస్తు గుర్తింపు చర్యల్లో భాగంగా ఇప్పటికే 4.85 లక్షల కార్డులను ప్రభుత్వం పంపిణీ చేసింది.

లక్ష్యం దిశగా అడుగులు

"2047 నాటికి సికిల్ సెల్ అనీమియాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గట్టి కృషి చేస్తోంది. ప్రతి గిరిజన కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడమే మా ధ్యేయం. ఇందుకోసం గిరిజన ప్రాంతాల్లో త్వరలోనే విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడతాం.

## అంగన్వాడీ నియామకాలు పారదర్శకంగా చేపట్టాలి...!



**పార్వతీపురం మనసులో మాట, మే 18:** జిల్లాలో అంగన్వాడీ నియామకాలు పారదర్శకంగా చేపట్టాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కోలా కిరణ్ కుమార్, ఏవో గంట మోహన్ రావు తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డితో మాట్లాడుతూ ఇటీవల విడుదలైన అంగన్వాడి ఉద్యోగాల నియామకాలను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఇప్పటికే కొంతమంది నాయకులు, దళారులు అంగన్వాడి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆశావాహులను మభ్యపెడుతున్నారనే వార్తలు వార్త పత్రికల్లో వస్తున్నాయన్నారు. ఒక్కో ఉద్యోగానికి నాలుగు నుండి ఏడు లక్షల రూపాయల వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. కాబట్టి తక్షణమే ప్రజలకు అంగన్వాడి ఉద్యోగాలు పారదర్శకంగా నియమించడం జరుగుతుందంటూ భరోసా ఇవ్వాలన్నారు. ఈ మేరకు సంబంధిత శాఖధికారులచే ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రకటనలు ఇవ్వాలని కోరారు. గతంలో జిల్లాలో జరిగిన అంగన్వాడి, రేషన్ డీలర్లు, ఉపాధి హామీ, విద్య, వైద్య, విద్యుత్ శాఖల్లో జరిగిన నియామకాలు అవకతవకల ఆరోపణలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఈ నియాంకాలకు సంబంధించి భరోసా ఇవ్వాలన్నారు. నాయకులు ఇచ్చే జాబితాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించిన పరీక్షల్లో మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకు లొంగరాదన్నారు. అంగన్వాడి ఉద్యోగాలు నియామకాలు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.



# సైకిళ్ల పంపిణీ

**విజయనగరం, మే 18 ( మనసులో మాట) :** విజయనగరం మండలం పినవేమలి నుండి జొన్నవలస గ్రామానికి ప్రతిరోజూ హై స్కూల్ విద్య కోసం వెళ్తున్న ఆరుగురు గురు విద్యార్థులను ప్రోత్సహిస్తూ టీడీపీ నాయకుడు కనకల రాంబాబు సౌజన్యంతో సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సైకిళ్లను విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

# ప్రతిభావంతులకు సత్కారం



**విజయనగరం, మే 18 (మనసులో మాట) :** విజయనగరం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఇటీవల పదో తరగతి ఫలితాలలో 570 మార్కులకు పైగా సాధించిన 27 మంది విద్యార్థులను స్థానిక ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అభినందించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు బుక్స్, పెన్నులు, స్వీట్స్ ఇచ్చి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టణాలలో అర్హులైన పేదలకు 2 సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలి - సిపిఐ డిమాండ్




**విశాఖపట్నం, మనసులోమాట, మే 18:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాలలో అర్హులైన పేదలకు 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఉచితంగా సహాయం చేస్తామన్న హామీ తక్షణమే అమలకు పూనుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు డిమాండ్ చేశారు. స్థానిక 5వ వార్డు, బొట్టవానిపాలెం, శివశక్తినగర్ 70వ నెం వార్డు సచివాలయం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పైడిరాజు మాట్లాడుతూ ఉద్యోగాలు వస్తాయని 99 పైసలకే విలువైన ప్రభుత్వ భూములు పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టే చర్యలు అపి ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలుకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సచివాలయ అడ్మిన్ కార్యదర్శి ఎన్ సతీష్ కుమార్ కి లబ్ధిదారులతో వ్యక్తిగత దరఖాస్తులు ఇప్పించి రశీదు తీసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వాండ్రాసి సత్యనారాయణ, ఎం డి బేగం, బి కేశవయ్య, ఆది నాగలక్ష్మి, సువర్ణ, నారాయణమ్మ, అబ్ధిదారులు పాల్గొన్నారు.

# 20 న అనకాపల్లి జిల్లాలో మందుల దుకాణాలు బంద్

**జాతీయ స్థాయి సమ్మెలో భాగంగా అనకాపల్లి జిల్లాలోనూ అన్ని మందుల దుకాణాల సమాఖ్య సమ్మె**

**అనకాపల్లి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల ఈశ్వరరావు, ఎం ఎస్ ప్రకాష్ గుప్తా, కోశాధికారి వై సతీష్ కుమార్**



**అనకాపల్లి ప్రతినిధి, మే 18 (మనసులో మాట ):** అనకాపల్లి జిల్లా లో ఈనెల 20 న మందుల దుకాణాలు బంద్ నిర్వహించనున్నట్టు జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల ఈశ్వరరావు, ఎం. ఎస్ ప్రకాష్ గుప్తా తెలిపారు. అనకాపల్లి లో సోమవారం జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరరావు, ప్రకాష్ గుప్తా, సతీష్ కుమార్ మాట్లాడుతూ దేశీయంగా సుదీర్ఘకాలంగా సుమారు 12 లక్షల 47 వేల మందుల దుకాణాలను నిర్వహిస్తూ, వాటిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన సుమారు నాలుగు కోట్ల మంది భారతీయులను ఇబ్బందులు పాలు చేసే విధంగా నిర్వహిస్తున్న మందుల ఆన్లైన్, కార్పొరేట్, నిషేధిత, నకిలీ ముందుల అమ్మకాలకు నిరసనగా ఈనెల 20 న దేశవ్యాప్త సమ్మె లో భాగంగా అనకాపల్లి జిల్లాలో కూడా అన్ని మందుల దుకాణాలను మూసివేస్తున్నామని అనకాపల్లి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంకాయల ఈశ్వరరావు, కార్యదర్శి ఎం ఎస్ ప్రకాష్ గుప్తా, కోశాధికారి వై సతీష్ కుమార్ తెలిపారు. దేశంలో ప్రవేశించిన ఆన్లైన్ ముందుల అమ్మకాలు, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ లు ఆఫర్ల పేరిట జరుగుతున్న మోస పూరిత వ్యాపారాలు, నిషేధిత, నకిలీ ముందుల విక్రయాలతో దేశీయంగా, సాంప్రదాయ మందుల దుకాణాల యజమానులు, వీటిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడిన వారు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఈనెల 20 న దేశవ్యాప్తంగా సమ్మెకు జాతీయ స్థాయిలో ఉన్న సంఘాలు అన్నీ పిలుపునిచ్చాయన్నారు. ఆల్ ఇండియా సమ్మెలో భాగంగా జిల్లాలో కూడా అన్ని మందుల దుకాణాలను మూసివేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో మందులు వాడుతున్న వారు, అత్యవసర పరిస్థితుల్లోనూ ఎవరూ ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమ్మెకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఉన్న సుమారు 12.47 లక్షల దుకాణాలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి ఉన్న నాలుగు కోట్ల మంది జీవనం కోసం చేస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమ్మె గోడ, కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పెతకశీశెట్టి శివ సత్యనారాయణ, పరమేశ్వరరావు, రాము , సూర్యనారాయణ, రాజేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ధరల పెంపుపే నిరసిస్తూ భారీ ర్యాలీ నిర్వహించిన శంబంగి



**బొబ్బిలి, మే 18 (మనసులో మాట) :** రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం ఆందోళనకర విషయం. ఎన్నికలకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించి, దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోలు, డీజిల్ విక్రయించడం జరుగుతోంది. ఇప్పుడు తగ్గించడం బదులు మరింతగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై భారీ భారం మోపడంతో పాటు, రైతాంగం మరియు రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ ర్యాలీ లో పెట్రోలు, డీజిల్ మరియు గ్యాస ధరల పెంపును నిరసిస్తూ కాలి నడకన రెవెన్యూ ఆఫీస్ కి వెళ్లి బొబ్బిలి మండల తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ" భారత దేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రాప్రదేశ్ లో పెట్రోల్ డీజిల్ రేట్లు అధికంగా ఉన్నాయని అధికార పక్షాన్ని నిలదీసి పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ ఇంటి గోపాలరావు గారు,జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణు గోపాల్ నాయుడు గారు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిరెడ్డి దామోదర రావు,బొబ్బిలి పట్టణ పార్టీ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు, తెర్లాం మండలం పార్టీ అధ్యక్షులు తెంటు సత్యం నాయుడు, బాడంగి మండల పార్టీ అధ్యక్షులు యమల శివప్రసాద్ మరియు రామభద్రపురం మండల అధ్యక్షులు చోక్కపు లక్ష్మణరావు, తెర్లాం మండల అధ్యక్షులు ఉమా లక్ష్మీ,మాజీ సర్పంచ్లు ,మాజీ ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వార్డు ఇన్చార్జిలు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు, నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలు,మండలాల యువజన అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొంతిలి గ్రామ వేసవి వినోదం కార్యక్రమం జిల్లాకే ఆదర్శం

**- డిప్యూటీ డీఈఓ సోమెలి చెల్లయ్య - వేసవి వినోదంలో పాఠశాల చిత్రాన్ని గీసిన విద్యార్థులు**



**హుకుంపేట మే 18 మనసులో మాట**

హుకుంపేట మండలం కొంతిలి గ్రామంలో నిర్వహించిన వేసవి వినోదం కార్యక్రమం జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని డిప్యూటీ డీఈఓ సోమెలి చెల్లయ్య అన్నారు. గ్రామంలో నిర్వహించిన వేసవి వినోదం కార్యక్రమం ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం ఎంతో వినూత్నంగా ఉందని, ప్రతి పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేసవి సెలవుల్లో పిల్లలు మొబైల్ ఫోన్లు, టీవీలకు పరిమితమవకుండా విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించే ప్రయత్నం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి జిల్లా విద్యాశాఖ అధికారిగా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరరావు మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలను చెడు అలవాట్లు, ప్రమాదాల నుంచి దూరం చేస్తూ వారి ప్రతిభను వెలికితీసే కార్యక్రమంగా ఇది నిలిచిందన్నారు. హుకుంపేట మండలానికి చెందిన పలువురు విద్యావంతులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, ఇలాంటి కార్యక్రమాలు మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. చోడవరం మండల విద్యాశాఖ అధికారి, కొంతిలి గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు పలాసి నీలకంఠం మాట్లాడుతూ తాను కూడా ఇదే పాఠశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. గ్రామం నుంచి వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం గర్వకారణమని, చిన్నారులు వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమ రూపశిల్పులు మాట్లాడుతూ గ్రామ చిన్నారులు విద్యతో పాటు సర్వతోముఖాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. డాక్టర్ బందంగి రాంప్రసాద్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నిలబడేందుకు విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పబ్లిక్ స్పీకింగ్, ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని సూచించారు. మే 10 నుంచి 17 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతిరోజూ 60 మందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. విద్యతో పాటు పబ్లిక్ స్పీకింగ్, ఆంగ్లంలో మాట్లాడడం, క్రికెట్, ఖోఖో, మ్యూజికల్ చైర్, పరుగు పందేలు, డ్రాయింగ్, పాటలు, సాంస్కృతిక నృత్య పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ మాస్టారు,స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిముడు చిన్నంనాయుడు,(రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆది వాసి గిరిజన సంఘం,)కంఠం నాయుడు మాస్టారు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకట్ కృష్ణ నాయుడు,గ్రామ పెద్దలు, మహిళలు,యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొరు.



## భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత : డిఆర్వో

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 18 :** భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వివిధ వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించబడిన భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను ముగ్గురు అర్హులైన రైతులకు డిఆర్వో పంపిణీ చేశారు. తెర్లాం మండలం కగం గ్రామానికి చెందిన జగదీశ్వర్, ఆర్. ఆమదాలవలస సోమరాజుపేట గ్రామానికి చెందిన బూడి అప్పమ్మ, కొత్తవలస మండలం బలిఘట్టం గ్రామానికి చెందిన పిల్లా చంద్రరావులకు ఆయన పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, రెవెన్యూ శాఖ అధికారులు ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. భూ రికార్డుల పరిరక్షణ, పారదర్శకమైన సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గడువులోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**- ఇంచార్జి కలెక్టర్ సేధు మాధవన్**



విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 18: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి అందిన వినతులకు నిర్దేశిత గడువులోపల నాణ్యమైన పరిష్కారం చూపాలని విజయనగరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేధు మాధవన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. సమస్యల సత్వర పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు మళ్లీ రీ-ఓపెన్ కాకూడదని, ఒకవేళ ఏదైనా అర్జీ రీ-ఓపెన్ అయితే సంబంధిత అధికారి తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 188 వినతులు నమోదు కాగా.. అందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 72 అర్జీలు వచ్చాయి. అలాగే జిల్లా పంచాయతీ విభాగానికి 26, డీఆర్డీఏకు 19, మున్సిపాలిటీలకు 11, వైద్య ఆరోగ్య శాఖకు 6, విద్యాశాఖకు 5, స్వర్ణ వార్డు-సచివాలయాలకు 3, ఏపీఈపీడీసీఎల్‌కు 2, గృహ నిర్మాణ శాఖకు 1 చొప్పున వినతులు రాగా.. ఇతర శాఖలకు సంబంధించి మరో 43 అర్జీలు నమోదయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) సిహెచ్. సత్తిబాబుతో పాటు పలువురు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్‌లో ఆర్డీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరై అర్జీలను స్వీకరించారు.

# కేజీహెచ్‌లో 3.77 కోట్లతో 'హిమోగ్లోబినోపతి' కేంద్రం ప్రారంభం

- ప్రారంభించిన రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి - గిరిజన ప్రాంతాల ప్రజలకు వరం
- సికల్ సెల్ ఎనీమియా, తలసేమియా రోగులకు మెరుగైన వైద్యం - మంచి మెరుగైన కూటమి ప్రభుత్వ లక్ష్యం
- దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే నవజాత శిశువులకు రక్త పరీక్షలు
- గిరిజన రోగుల సహాయార్థం కేజీహెచ్‌లో ప్రత్యేక 'ఎస్టీ సెల్' ఏర్పాటు



**విశాఖ సిటీ..మే18( మనసులో మాట)..** గిరిజన ప్రాంతాల్లోని ప్రజలను వేధిస్తున్న సికల్ సెల్ ఎనీమియా, తలసేమియా వంటి జన్యుపరమైన రక్తహీనత వ్యాధుల నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాఖలోని ప్రభుత్వ కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 3 కోట్ల 77 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన హిమోగ్లోబినోపతి, కాంప్రహెన్సివ్ కేర్ సెంటర్ (సిఓసి) ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణయాదవ్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎన్ టి ఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణి, ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ సంధ్యారాణి వైద్యులు, కేజీహెచ్ అధికారులు, ఐటీడీఏ అధికారులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. అరుకు పార్లమెంట్ పరిధిలోని విశాఖపట్నం చుట్టుపక్కల ఉన్న గిరిజన ప్రాంతాల ప్రజలు సికల్ సెల్ ఎనీమియాతో పడుతున్న ఇబ్బందులను గుర్తించి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ కేంద్రాన్ని తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కేంద్ర గిరిజన సంక్షేమ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపడం ద్వారా, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ గారు కూడా ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ సిఓసి కేంద్రం సకాలంలో అందుబాటులోకి వచ్చేలా కృషి చేయడం ఉత్తరాంధ్రా గిరిజనులకు ఊరటని తెలిపారు.

రక్తహీనతతో బాధపడే నవజాత శిశువులను ముందే గుర్తించేందుకు, పుట్టిన 24 గంటల తర్వాతే వారికి బ్లడ్ టెస్ట్ చేసే సరికొత్త విధానాన్ని దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా మన కేజీహెచ్‌లోనే ప్రారంభించడం రాష్ట్ర వైద్య రంగ ప్రగతికి నిదర్శనమని, దీనివల్ల చిన్న వయసులోనే వ్యాధిని గుర్తించి ప్రాణనష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. విశాలమైన కేజీహెచ్ హాస్పిటల్‌కు వచ్చే గిరిజన ప్రజలు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ఎస్టీ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉండి, రోగులకు ఏ విభాగానికి వెళ్ళాలి, ఎలాంటి వైద్యం తీసుకోవాలో మార్గదర్శకత్వం చేస్తారని తెలిపారు. హాస్పిటల్‌లో అందుబాటులో లేని మందులను ఐటీడీఏ ద్వారా ఇప్పించడంతో పాటు, అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం కూడా అందిస్తామన్నారు. ఈ కేంద్రం నిర్వహణకు, మరింత ఆధునీకరణకు హాస్పిటల్ సూపరింటెండెంట్ కోరిన అదనపు నిధులు రూ.56 లక్షలను కూడా ప్రభుత్వం నుండి త్వరలోనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రాలోని పాలకొండ నుండి రంపచోడవరం, పోలవరం వరకు ఉన్న గిరిజన ప్రజలందరూ ఈ కేంద్రాన్ని సందర్శించి, ఉచితంగా బ్లడ్ టెస్టులు చేయించుకోవాలని కోరారు. సికల్ సెల్ ఎనీమియా అనేది అంటువ్యాధి కాదని, ఇది కేవలం జన్యుపరంగా వచ్చే వ్యాధని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వం అందించే కార్డును పొంది, తద్వారా వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ జిల్లా హాస్పటల్ లో ఒక కోటి 50 లక్షల రూ..తో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**- ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయ కృష్ణన్**

**- రాబోయే మూడు సంవత్సరాల కాలంలో 300 కోట్ల రూపాయలతో ఏడు నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు..**



**అనకాపల్లి టౌన్ మే 18 మనసులో మాట..,** స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో ఆర్ హెచ్ ఐ మాగ్నసేయా ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ సౌజన్యంతో పార్లమెంటు సభ్యులు డా సీఎం రమేష్ సహకారంతో సుమారు ఒక కోటి 50 లక్షల రూపాయిల సామాజిక భద్రత నిధులు (సి ఎస్ ఆర్ ఫండ్స్ )నిర్మించిన బేబీ ఫీడింగ్ రూమ్, కొత్త మార్చురీ రూమ్, డీ- అడిక్షన్ సెంటర్ రూమ్ లను మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు డా సీఎం రమేష్ , జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ , జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, కంపెనీ సీఈఓ అభిషేక శర్మ, ప్లాంట్ హెడ్ మన్నం నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ల్యాండ్స్ తో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రమేష్ మాట్లాడుతూ పారిశ్రామికంగా మనం అభివృద్ధి చెందుతున్న కారణంగా నేడు ఈ కంపెనీ ద్వారా సి ఎస్ ఆర్ నిధులతో ఆసుపత్రి అభివృద్ధి పనులు చేసామన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ మిగిలిన మూడు సంవత్సరాల కాలంలో పారిశ్రామిక అభివృద్ధి వలన పార్లమెంటు నియోజకవర్గం లో సి ఎస్ ఆర్ నిధుకు 300 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు గారు,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర , బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు డిసిహెచ్ఎస్,,ఎన్టీఆర్ హాస్పిటల్ సూపరడెంట్, వైద్య శాఖ అధికారులు,టీడీపీ జనసేన బీజేపీ కూటమి పార్టీల శ్రేణులు నాయకులు, కంపెనీ ప్రతినిధులు హెచ్ఆర్ కర్రీ శంకర్రావు, ప్రొడక్షన్ హెడ్ బోకు సంతోష్, సందీప్ భాస్కర్ వెంకట్ సత్యం, స్టాఫ్ పాల్గొన్నారు.

# పరిష్కార వేదికకు 12 వినతులు



**విజయనగరం టౌన్, మే 18 (మనసులో మాట) :** స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 12 వినతులు వచ్చాయి. వాటిని కమిషనర్ బాలస్వామి స్వీకరించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 7, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 2, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 2, రెవెన్యూ విభాగానికి సంబంధించి 1, మొత్తం 12 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఈఈ ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార కుటుంబాల్లో 'కూటమి' వెలుగులు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - నేడు 'మత్స్యకార చేయూత' ప్రారంభం..
- లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.20 వేలుజమ చేయనున్న ప్రభుత్వం - రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల కుటుంబాలకు రూ.262 కోట్లు లబ్ధి
- గతాడాది కంటే పెరిగిన లబ్ధిదారుల సంఖ్య - జిల్లాలో ఈ ఏడాది 16,737 మందికి రూ.33.47 కోట్ల పంపిణీ

**కోటబొమ్మాళి/శ్రీకాకుళం, మే 18 (మనసులో మాట):** రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల్లో సోమవారం పండగ వాతావరణం నెలకొంది. ఎన్నికల హామీలను అక్షరాలా అమలు చేస్తూ అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం.. మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసింది. సముద్ర చేపల వేట నిషేధ కాలంలో (ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు) మత్స్యకారులకు ఆర్థిక వెన్నుదన్నుగా నిలిచేందుకు 'మత్స్యకార చేయూత' పథకానికి శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వ ప్రభుత్వంలో కేవలం రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని రెట్టింపు చేసి ఒక్కో కుటుంబానికి రూ.20,000ల చొప్పున ఆర్థిక సహాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సారథ్యంలో జిల్లాలోని మత్స్యకార వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరు జిల్లా కావలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జరిగే కార్యక్రమంలో ఈ పంపిణీ చేయనున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల కుటుంబాలకు రూ.262 కోట్లు లబ్ధి...**

రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల కుటుంబాలకు రూ.262 కోట్లు లబ్ధి చేకూరనుంది,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రారంభమవుతున్న



ఈ పథకం ద్వారా గతంలో ఇచ్చిన మాట ప్రకారం వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచి, సీజన్ సమయానికే నిధులు విడుదల చేయడంపై బెస్తవాడల్లో ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయి. సామాజిక పింఛన్ల పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల అందజేత వంటి ప్రజాకర్షక పథకాలతో దూసుకుపోతున్న కూటమి సర్కారు.. ఇప్పుడు మత్స్యకారులకూ అండగా నిలిచి బదుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని చాటిచెప్పింది.

**జిల్లాలో పెరిగిన లబ్ధిదారులు:**

శ్రీకాకుళం జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో (2025-26) 15,548 మంది మత్స్యకారులకు రూ.31.09 కోట్లు పంపిణీ చేయగా, ఈ ఏడాది (2026-27) లబ్ధిదారుల సంఖ్య మరింత పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా 16,737 మంది అర్హులైన మత్స్యకారులను గుర్తించి, వారికి రూ.33,47,40,000/- (రూ.33 కోట్ల 47 లక్షల 40 వేలు) నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు మంగళవారం (మే 19న) లబ్ధిదారులందరికీ అందనున్నాయి. సాంప్రదాయ తెప్పలపై వేటాడే నాన్-మోటరైజ్డ్ పడవల మత్స్యకారులను సైతం ఈ పథకంలో చేర్చి ప్రభుత్వం ఉదారత చాటుకుంది.

**తీర ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు:**

వేట నిషేధ సమయాల్లోనే కాకుండా, మిగిలిన రోజుల్లోనూ మత్స్యకారులకు స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అందరి బతుకుల్లో వెలుగులు నింపడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే జిల్లాలో ప్రతిష్టాత్మక మూలపేట పోర్టు అభివృద్ధితో పాటు, వివిధ దశల్లో ఉన్న జెట్టీల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచేలా కూటమి సర్కారు కార్యాచరణను సిద్ధం చేసిందని మంత్రి వివరించారు.



## పేద విద్యార్థులను చదివించేందుకు దాతలు సహకరించాలి..

### రూ.లక్ష విరాళాన్ని అందజేసిన బ్రహ్మకుమారి రామేశ్వరి

విశాఖపట్నం, మనసులోమాట,మే 18: స్పెక్ట్ ఉపకార వేతనం ద్వారా చదువుకుంటున్న నిరుపేద విద్యార్థుల ఫీజుల నిమిత్తం బ్రహ్మకుమారి రామేశ్వరి అక్కయ్య ఒక లక్ష రూపాయలు విరాళాన్ని స్పెక్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మికి అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. నగరంలోని పబ్లిక్ లైబ్రరీలో సోమవారం శరీర, అవయవదాతల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో బ్రహ్మకుమారి రామేశ్వరి మాట్లాడుతూ తన కష్టార్జితంతో పైసా పైసా కూడబెట్టి నిరుపేద విద్యార్థుల చదువుల నిమిత్తం ఈ విరాళాన్ని అందజేసినట్లు చెప్పారు. డాక్టర్ గూడూరు సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ బ్రహ్మకుమారి రామేశ్వరి అక్కయ్య గతంలో కూడా స్పెక్ట్ విద్యార్థులకు ఒక లక్ష రూపాయలు విరాళాన్ని అందజేసినట్లు చెప్పారు. అంతే కాకుండా ఆమె తన మరణానంతరం శరీరాన్ని దానం చేసినట్లు తెలిపారు. బ్రహ్మకుమారి రామేశ్వరీ అక్కయ్య వంటి మాతృమూర్తుల ఆర్థిక సహకారంతో స్పెక్ట్ సంస్థ ద్వారా 15 మంది ఎంబిబిఎస్ విద్యార్థులతో పాటు అనేకమంది ఇతర ప్రొఫెషనల్ కోర్సులలో రెండు తెలుగు రాష్ట్రాలలో చదువుకుంటున్నారని తెలిపారు. నిరుపేద విద్యార్థులను చదివించేందుకు దాతలు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆర్థిక విరాళాన్ని అందజేయాలనుకునే దాతలు ఎస్బిఐ గోపాలపట్నం సావిత్రిబాయి పూలే చారిటబుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ అకౌంట్ నెంబర్ : 31823682045 (ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐ ఎన్0003169) అకౌంట్ కి నేరుగా జమ చేయవచ్చని సూచించారు. మరిన్ని వివరాలు కోసం 8008840506, 6301691817 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సీతామహాలక్ష్మి కోరారు.

## స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**కోటవురట్ల (మనసులో మాట) మే18:** స్వచ్ఛ రథం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం రామచంద్రపురంలో స్వచ్ఛ రథం సేవలపై గ్రామస్థుల్లో అవగాహన కల్పించారు. పనికిరాని ఇనుప సామాన్లు, అట్టపెట్టెలు చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులను స్వచ్ఛరథానికి ఇచ్చి అవసరమైన నిత్యవసర వస్తువులు తీసుకోవాలన్నారు. స్వచ్ఛరథం గ్రామాల పరిశుభ్రతకు దోహదపడుతుందన్నారు. పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు వ్యాధులకు దూరంగా ఉంటారన్నారు. గ్రామాల్లో చెత్త కుప్పలు కనిపించకుండా సంబంధిత కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలు ఉదయం 10 గంటల లోగా పనులను ముగించాలన్నారు. ప్రతిరోజు ఒక గ్రామానికి స్వచ్ఛ రథం వస్తుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, పంచాయతీ కార్యదర్శి రఘురామ్ పాల్గొన్నారు.

# ఆటోలకు తాళ్లు కట్టి వినూత్న నిరసన

### సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం - మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర

**పార్వతీపురం /సాలూరు మనసులో మాట జిల్లా ప్రతినిధి మే18 :** పెట్రోల్,డీజిల్ ధరల భారీ పెంపును నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సాలూరు పట్టణంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొర ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జరిగిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పెరిగిన ఇంధన ధరలకు వ్యతిరేకంగా ఆటోలకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన చేపట్టిన



రాజన్నదొర. ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అనంతరం స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకుల వద్ద ధరల పెంపును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.అక్కడి నుంచి ర్యాలీగా సాలూరు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎం.ఆర్వో.కు డిమాండ్ పత్రం అందచేశారు. మాట్లాడుతూ ఇంధన ధరల పెంపుతో సామాన్యులు, ఆటో డ్రైవర్లు,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,.ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఇంధనం వాడకం తగ్గించుకోవాలని ఉచిత సలహాలు ఇవ్వడం బాధ్యతారాహిత్యం. ఇది చేతకాని ప్రభుత్వానికి నిదర్శనం అని విమర్శించారు. ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలపై పడుతున్న అదనపు భారం తగ్గించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొంటారు.

# 'మత్స్యకారుల సేవ'లో పథకం నేడు ప్రారంభం

### - మత్స్య శాఖ ఇన్ చార్జ్ డిడి గోపీకృష్ణ

**శ్రీకాకుళం, మే18 (మనసులో మాట) :** సముద్ర చేపల వేట నిషేధ భృతి పథకం మత్స్యకారుల సేవలో పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా కావలిలో ప్రారంభిస్తారని మత్స్య శాఖ ఇన్ చార్జ్ డిడి డి. గోపీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మత్స్యశాఖ రాష్ట్రంలో లక్షలాది మంది మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలకు జీవనోపాధి, పోషకాహార భద్రతను కల్పించే ముఖ్యమైన రంగంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ఎగుమతులకు కూడా గణనీయమైన సహకారం అందిస్తోందన్నారు. ఈ రంగంలోని సవాళ్లను గుర్తించిన ప్రభుత్వం, "స్వర్ణాంధ్ర ఏ 2047" లక్ష్య సాధనలో భాగంగా మత్స్య, ఆక్వాకల్చర్ రంగాన్ని అభివృద్ధి ఇంజన్ గా గుర్తించి అత్యున్నత ప్రాధాన్యత కల్పించినట్లు వివరించారు. రాష్ట్ర మత్స్యరంగం దేశ మత్స్య ఉత్పత్తిలో 29%, మత్స్య ఎగుమతుల్లో 38% వాటా కలిగి ఉండి, సంవత్సరానికి సుమారు 64.00 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తోందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 2025-26 సంవత్సరానికి చేపలు, రొయ్యల ఉత్పత్తి 1.77 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా, దాని ద్వారా రూ.2628 కోట్ల స్థూల విలువ (+వాా) సాధించబడిందని, 2026-27 సంవత్సరానికి 2.04 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రూ.3598.34 కోట్ల +వాా లక్ష్యంగా నిర్ణయించబడిందన్నారు. మత్స్యరంగం రాష్ట్ర వ్యవసాయ +వాాలో 25%, మొత్తం రాష్ట్ర +వాాలో 9% వాటా కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. సముద్ర మత్స్య సంపద సంరక్షణ, అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు (61 రోజులు) మెరైన్ ఫిషింగ్ బ్యాన్ అమలు చేయబడుతుందన్నారు. ఈ కాలం తూర్పు తీరంలో ముఖ్యమైన చేపలు, రొయ్యల జాతుల సంభవ కాలం కావున చేపల వేట నిషేధం అమలు చేయబడుతోందని తెలిపారు. చేపల వేట నిషేధ కాలంలో సముద్రంలో చేపల వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాల జీవనోపాధి నష్టాన్ని భర్తీ చేయుటకు ప్రభుత్వం భృతి అందిస్తోందన్నారు. 2019-20 నుండి 2023-24 వరకు ప్రతి మత్స్యకార కుటుంబానికి రూ.10,000/- చొప్పున వేట నిషేధ భృతి అందించబడిందని, ప్రభుత్వ ఎన్నికల హామీ మేరకు ఈ భృతి రూ.10,000/-లు నుండి రూ.20,000/-లకు పెంచడం జరిగిందన్నారు. 2025-26 సంవత్సరంలో జిల్లాలో 15,548 మత్స్యకార కుటుంబాలకు మొత్తం రూ.31,09,60,000/- పంపిణీ చేయబడినట్లు పేర్కొన్నారు. 2026-27 సంవత్సరానికి జిల్లాలో సుమారు 16,737 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూర్చుటకు రూ.33,47,40,000/- మంజూరు చేయబడును. చేపల వేట లేని సీజన్ దృష్ట్యా, చేపల వేట నిషేధం నుండి మినహాయింపు పొందిన నాన్-మోటరైజ్డ్ పడవల(సాంప్రదాయ తెప్పలు) మత్స్యకారులను కూడా ఈ పథకంలో చేర్చినట్లు చెప్పారు.



# రీ-సర్వే పనుల్లో పారదర్శకత ఉండాలి

### సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లతో జాయింట్ కలెక్టర్ సమీక్ష

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 18 :** జిల్లాలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లతో ఆయన రీ-సర్వే, రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్, భూ రికార్డుల సవరణలు, ఈ-కేవైసీ, గ్రౌండ్ ట్రూతింగ్, నోటీసుల జారీ, భూ వివాదాల పరిష్కారం, మ్యుటేషన్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సకాలంలో పరిష్కరించి, ఎటువంటి జాప్యం లేకుండా సేవలు అందించాలని సూచించారు. రీ-సర్వే ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి..

### వినూత్నంగా గాడిదతో నిరసనలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, మనసులోమాట, మే 18:** ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి, ప్రజలపై మోపుతున్న పన్నుల బారాన్ని ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం వినూత్నంగా ప్రజలకు గాడిదపై ప్రయాణమే శరణ్యమని పేర్కొంటూ జగదాంబ జంక్షన్ నుండి టర్నర్ చౌల్ట్రీ ఎమ్మార్వో కార్యాలయం వరకు గాడిదను, ద్విచక్ర వాహనాలను నడిపించుకుంటూ నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మీడియాతో మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువగా పెంచారన్నారు. పెట్రోల్ డీజిల్ పెరగడం వల్ల ఇతర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు బతకలేని పరిస్థితిని తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి సామాన్యుడి జీవనశైలిని పాడు చేయవద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. పెంచిన పెట్రోల్, డీజిల్ రేట్లను తక్షణమే తగ్గించాలని వైసీపీ పార్టీ తరఫున డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతిపక్షాలతో కలిసి పార్టీ ఆదేశాల మేరకు త్వరలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం పాత ద్విచక్ర వాహనాన్ని ఆటోపై తీసుకువచ్చి కాల్చడానికి వైసీపీ శ్రేణులు సిద్ధమవుతుండగా పోలీసులు అడ్డగించి ఆటోను ద్విచక్ర వాహనాన్ని అడ్డుకొని, అక్కడనుండి తరలించారు. సీనియర్ నాయకులు జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, మాజీ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుకు నిరసన గా వైసీపీ ధర్నా




**గాజువాక (మనసులోమాట )మే 18** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు నిరసనగా గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజువాక పోలీసు స్టేషన్ జంక్షన్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గాజువాక ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సచివాలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చే సమాచారంతో అర్జీదారు సంతృప్తి చెందాలి : డీఆర్వో



**శ్రీకాకుళం, మే 18 (మనసులో మాట) :** అధికారులు ఇచ్చే సమాచారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలన్నారు. నాణ్యమైన సమాచారంతో అర్జీదారుని సంతృప్తి పరచి పరిష్కారం చూపాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన అర్జీల స్వీకరణలో 186 అర్జీలు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ (సిసిఎల్ఎ) 79, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ 26, పంచాయతీ రాజ్ 18, వ్యవసాయ శాఖ 11, సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు 8, మున్సిపల్ పరిపాలన 5, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ 5, రూరల్ డెవలప్మెంట్ 5, ఎపిఈపిడిసీయల్ 4, ఎపి టౌన్ షిప్ అండ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి 4, గ్రామీణ నీటి సరఫరా 4, హోం 3, స్కూల్ ఎడ్యుకేషన్ 2, హౌసింగ్ 2, అటవీ, పబ్లిక్ హెల్త్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రహదారులు భవనాలు, ఎపి సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్, వాటర్ రిసోర్సెస్, బిసి సంక్షేమం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, గిరిజన సంక్షేమ శాఖలకు సంబంధించి ఒక్కొక్క అర్జీ స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మణమూర్తి, పద్మావతి, డిఆర్డీఎ పిడి కిరణ్ కుమార్ ఉన్నారు. మీ కోసం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాన సమస్యలపై ఏకరువు పెట్టిన ప్రజాప్రతినిధులు



**టెక్కలి, మే 18 (మనసులో మాట) :** టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై ప్రజాప్రతినిధులు ఏకరువు పెట్టారు. సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో సాధారణ సర్వ సభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యులు పాలవలస వసంతరెడ్డి, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) మేరుగు రాజేశ్వరి, నాయకులు అప్పారావు, ఎంపీడీఓ, మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు వసంతరెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో ప్రస్తుతం మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉందని, ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆక్వా రైతులకు పెట్టుబడి వ్యయం పెరిగిపోతోందని, రొయ్యల మేత (ఫీడ్) ధరలు విపరీతంగా పెరగడం వల్ల రైతులు నష్టాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్యులపై విద్యుత్ భారాలు పెరిగాయని, కరెంట్ బిల్లులు చాలా దారుణంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. మండలంలోని ఈ ప్రధాన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి, ప్రజలకు, రైతులకు ఉపశమనం కలిగించాలని జడ్పీటీసీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులను డిమాండ్ చేశారు.

# జూలై 15 నుండి 24 వరకు వారాహి అమ్మవారి ప్రత్యేక పూజలు

### - గోడ పత్రికను ఆవిష్కరించిన బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్



**గాజువాక (మనసులోమాట )మే 18..** విశాఖపట్నం మద్దిలపాలెంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ క్యాంపు కార్యాలయంలో వేదపండితులు హరీష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వారాహి అమ్మవారి ప్రత్యేక పూజల గోడ పత్రికను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ శర్మ మాట్లాడుతూ గాజువాక వడ్లపూడి మీసేవా కేంద్రం ఎదురుగా ఉన్న మైదానంలో జూలై నెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలువురు పీఠాధిపతులు స్వామీజీలు వస్తారని అన్నారు. అందరూ కలిసి వచ్చి పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు,కృష్ణారెడ్డి ,రాజశేఖర్ రాముానాయుడు పాల్గొన్నారు.



## పెట్రోల్ ధరల పెంపును ఉపసంహరించాలి

### మండల అధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్

**అనంతగిరి, మే 18(మనసులో మాట)..** అల్లూరి జిల్లా అనంతగిరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ పై ధరలు పెంచడం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం వేయడం సమంజసం కాదని అరుకు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం భారీ నిరసన అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జీపును తాడు కట్టి లాక్కోస్తు పెట్రో బంకులో నిరసన ప్రదర్శించారు. నిరసన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన ధరలను ఉప సంహరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి అనంతగిరి మండల అధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్ చేశారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు మన దేశంలో సరిపడా చమురు నిల్వలున్నాయని ఇప్పటిదాకా నమ్మబలికిన కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు పూర్తికాగానే చమురు ధరలు పెంచడం ప్రజలను వంచించడమేనని ఆయన విమర్శించారు.మోదీ పొదుపు చర్యలు ప్రకటించడానికి అసలు కారణం ధరల పెంపుదల కోసమేనని ఎద్దేవా చేశారు ఇప్పటికే వంట గ్యాస్ రూ.30లు, కమర్షియల్ గ్యాస్ దాదాపు రూ.1000 పెంచడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు చిరు వ్యాపారస్తులు టిఫిన్ సెంటర్లు, హోటళ్ళు మూతపడి ఉపాధిలేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పుడు చమురు ధరలు పెంచడం వలన రవాణా రంగంపై పెను భారం పడనుంది.

## అధ్వానంగా మారిన రహదారి అవస్థలు పడుతున్న వాహన చోదకులు



అనంతగిరి, మే 18( మనసులో మాట ) అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని కొండిబ పంచాయితీ సిసముండ గ్రామానికి రహదారి అభివృద్ధి నేటికీ నోచుకోలేదు ఉన్న రోడ్డు అధ్వానంగా మారడంతో వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు ఆ గ్రామానికి టోకూరు పంచాయతీ బోరిబోరి వలస (పి వి టి జి) గ్రామం జంక్షన్ నుంచి సుమారు ఒక కిలోమీటర్ ప్రయాణం చేరుకోవలసి వస్తుంది. అయితే సిసముండ రోడ్డు ఎన్నో ఏళ్ల తరబడి అభివృద్ధి నోచుకోకపోవడంతో గ్రామా గిరిజన ప్రజలు నిత్యవసర వస్తువులు రేషన్ సరుకుల కోసం సుమారుగా ఐదు కిలోమీటర్లు దూరం కాలినడకన ప్రయాణం చేయవలసి చేయవలసి వస్తుందని వారపు సంతలకు గిరిజన ఉత్పత్తులను అమ్మకానికి తీసుకెళ్లాలన్న రెండు కిలోమీటర్లు కాలినడకే శరణ్యం. పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న అభివృద్ధి శూన్యం. బోరిబోరి వలస గ్రామం వరకు కంకర్లు వేసి గుత్తేదారులు చేతులు ఎత్తడంతో వాహనా చోదకులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి నిధులు మంజూరు అయినట్టు ఆ నోట ఈ నోట వినడం తప్ప స్పష్టత లేకపోవడం ప్రశ్నార్థకంగా మారిందని ఇప్పటికైనా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు మార్గం సుగమం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పెట్రోల్ ధరలు పెంపుపై వైసీపీ వినూత్న నిరసన

**- పెరిగిన ధరలను తగ్గించాలని తాసిల్దార్ కు వినతిపత్రం - మద్యం బాటిల్ పై అదనంగా 10 వసూలు చేయడంపై మంత్రిపై ఆరోపణ**



**గజపతినగరం మే 18 తేదీ (మనసులో మాట):** కూటమీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి పేద మధ్యతరగతి కుటుంబాలను గడిచిన రెండు సంవత్సరాలుగా నిత్యవసర ధరలను పెంచుతూ వారికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య విమర్శించారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్, పెట్రోల్ ధరలపై లీడర్ కు మూడు రూపాయలకు పైగా పెంచడంతో తీవ్ర ఆర్థిక భారంతో ఆటో కార్మికులు, ట్రాక్టర్ యజమానులు చిన్నా మధ్యతరగతి రైతులు, భవన నిర్మాణ కార్మికులు అనేక రంగాల వారు ఇబ్బందులు పడుతున్నారని వారికి మద్దతుగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా మా అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు భారీ నిరసన ర్యాలీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక వైయస్సార్ విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు, నాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వినూత్న రీతిలో ఆటో కి తాడు కట్టి రోడ్డుపై లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కి పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని వినతి పత్రం అందజేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య విలేకరులతో మాట్లాడుతూ... అమరావతి పేరుతో పెద్ద ఎత్తున భూదందాలు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అమరావతి పరిధిలో ఉన్న భూములను ఎస్ఎఫ్ టీ 18 వేల వరకు అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. మరోపక్క నారా లోకేష్ పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుతం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మద్యం దుకాణాల ద్వారా కొండపల్లి టాక్స్ ఒక్కో మద్యం సీసా పై అదనంగా పది రూపాయలు అమ్మకాల్లో వసూలు చేస్తూ మందు బాబులు జోబులకు చిల్లు పెడుతున్నారని ఆరోపించారు. అటు వంట నూనెల విషయంలో లీటర్ ధరల్లో భారీగా మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గజపతినగరం, బొండపల్లి, దత్తి రాజేరు, గంట్యాడ, జామి మండలాలకు చెందిన వైసీపీ నేతలు, మాజీ ఎంపీపీలు , జడ్పిటిసి సభ్యులు గార తవుడు, రాజేశ్వరి, చల్లం నాయుడు, జైహింద్ కుమార్, బెల్లాన తిరునాధరావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లె సంజీవరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, మధుపాడ, రంగు పురం , పాతబగ్గం మాజీ సర్పంచులు పైడుపునాయుడు, లక్ష్మణరావు, సూర్యం, మాజీ ఎంపిటిసిలు పప్పల గురు నాయుడు, కనకల పైడన్న తదితరులు పాల్గొన్నారు.

# రాంబిల్లి మండలంలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న సిఐటియు నేతలు



**రాంబిల్లి మే 18 మనసులో మాట..** రాంబిల్లి మండలం కొత్తపేట, చిన్న కలవలపల్లి, వాడ నరసాపురం గ్రామాల్లో ఉపాధి హామీ శ్రామికుల సమస్యలను సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దేవుడు నాయుడు పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో ఉపాధి కూలీలు ఎటువంటి నీడ లేకుండా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన సమ్మర్ అలవెన్స్‌ను ప్రస్తుతం ఇవ్వడం లేదని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ, కూలీలకు మాత్రం కనీస వేతనాలు పెంచకపోవడం ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని అన్నారు. వేసవికాలంలో చేపట్టే ఉపాధి పనులు వర్షాకాలంలో రైతులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కూలీలకు పేసీ యాప్‌లు అమలు చేయడం, సకాలంలో కూలి డబ్బులు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. గతంలో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్ర వాటాగా ఉన్న నిధులను ప్రస్తుతం 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల కూలీలపై భారమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఉపాధి హామీ పనులను తొలగించే ప్రయత్నాలు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వేసవికాలంలో శ్రామికులకు తాగునీరు, కనీస నీడ, ప్రాథమిక చికిత్స వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి, రోజువారీ కూలిని రూ.600లకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పూర్తి: కమిషనర్



**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 18:** నగరపరిధిని 62 డివిజన్లుగా పునర్విభజన ప్రక్రియ పూర్తైందని స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాలస్వామి తెలిపారు. డివిజన్ల పునర్విభజన పూర్తయిన నేపథ్యంలో డివిజన్ల హద్దుల వివరాలతో కూడిన ప్రతులను సోమవారం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. నగరపాలక సంస్థ కార్యాలయం నోటీసు బోర్డులో 62 డివిజన్లకు సంబంధించిన హద్దుల వివరాలు ఉంచడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలనూ, సచివాలయాలలోనూ సంబంధిత పునర్విభజన ప్రత్తులను నగర ప్రజలు తెలుసుకునే నిమిత్తం ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయంలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా, సూచనలు, సలహాలను ఈ దినము నుండి 7 రోజులలోగా కార్యాలయం పనిచేయు వేళల్లో తెలియజేయవచ్చునని చెప్పారు. ప్రజా సంతృప్తే ప్రామాణికంగా అన్న క్యాంటీన్లు నిర్వహణ ప్రజా సంతృప్తే ప్రామాణికంగా అన్న క్యాంటీన్లు నిర్వహణ జరగాలని కమిషనర్ బాలస్వామి కోరారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా పారిశుధ్య విధానాన్ని గమనించారు. కాలువల్లో పూడికలు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండే కాలువల్లో పూడికతీతకు అవసరమైన కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. పెద్దపెద్ద కాలువలలో జెసిబి లు, బాబ్ కార్టుల సహాయంతో చెత్తను ప్రక్షాలించనున్నామని చెప్పారు. అలాగే చిన్న చిన్న వీధులలోని కాలువలలో బృంద కార్మికులతో చెత్త తొలగించే ఏర్పాట్లు చేపడతామన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ కి చేరుకున్న ఆయన అక్కడ ఆహారాన్ని స్వీకరిస్తున్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. అన్న క్యాంటీన్ల పరిసరాలు ఏ విధంగా ఉన్నాయి, ఆహారం శుచి ఏ విధంగా ఉంది, నిర్వాహకుల ప్రవర్తనపై ఆరా తీశారు. అన్ని సక్రమంగా ఉన్నాయని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా మెరుగైన ప్రజాసంతృప్తి చెందేలా అన్న క్యాంటీన్ల నిర్వహకులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

మనసులోమాట



## మిస్టర్ ఆంధ్ర క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలలో అనకాపల్లి బాడీ బిల్డర్స్ కు పతకాల పంట

**అనకాపల్లి ప్రతినిధి, మే 18 (మనసు లో మాట ):** ఇటీవల నూజివీడు లో ఇండియన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అనుబంధ సంస్థ ది ఆంధ్రా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రవి కుమార్, కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కేఎస్ కె ఫిట్నెస్ సతీష్ నిర్వహించిన మిస్టర్ ఆంధ్ర క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలలో అనకాపల్లి కి చెందిన బాడీ బిల్డర్స్ 65 కేజీ విభాగంలో పి. ప్రసాద్ ( జగన్ జిమ్ ) మొదటి స్థానం దక్కింది. అలాగే 75 కేజీ విభాగంలో పి.సంతోష్ (అవినాష్ జిమ్ ) మొదటి స్థానం లబించింది. పి. కుశ్వంత్( ఎస్ కెపి జిమ్ ) 85 కేజీ పై బడిన విభాగంలో మూడవ స్థానం సోంతమైంది.

సీ హెచ్. శ్రీనివాస్ ( ఎస్ కెపి జిమ్ ) మాస్టర్స్ విభాగంలో మొదటి స్థానం కైవశమైంది. అలాగే మెన్ ఫిజిక్ విభాగంలో జి. పృథ్వీ(జగన్ జిమ్ ) తృతీయ స్థానం పొందారని అనకాపల్లి జిల్లా బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ కార్యదర్శి, నేషనల్ బాడీ బిల్డర్ శిలపరశెట్టి బాబి తెలిపారు. అనకాపల్లి జిల్లా కి మూడు మొదటి బహుమతులు, రెండు తృతీయ బహుమతులు పొందటం పట్ల అనకాపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు అమరపల్లి కృష్ణాజీ, కరణం చిన్నబాబు, శివ సాయి, చంద్రశేఖర్, చిన్నా, రాకేష్, అజయ్, ప్రసాద్, నరేంద్ర, శ్రీను, రామచంద్రరావు, శ్రీరామ్ తదితర సభ్యులు వారిని అభినందించారు.

## సైకిల్ తొక్కుతూ, ఎడ్ల బండిపై స్వారీ చేస్తూ వైసిపి జిల్లా అధ్యక్షులు కేకే రాజు నిరసన



**విశాఖపట్నం, మనసులోమాట, మే 18:** రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం ప్రజలపై పెనుబారమే అని వైసిపి జిల్లా అధ్యక్షులు కేకే రాజు అన్నారు. వైసీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరల పెంపుకు నిరసనగా గురుద్వార్ జంక్షన్ నుండి సీతమ్మధార ఎమ్మార్వో ఆఫీసు వరకు ఎడ్ల బండి, రిక్షాలు, ఆటోలతో భారీ ర్యాలీ చేపట్టి అనంతరం డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మీడియాతో కేకే రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం ఆందోళనకర విషయం అన్నారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను కూటమి నేతలు విస్మరించారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రొంగలి జగన్నాధం, పేడాడ రమణి కుమారి, సతీష్ వర్మ, మాజీ కార్పొరేటర్లు, కె. అనిల్ కుమార్ రాజు, అల్లు శంకర్ రావు, భర్కట్ ఆలీ, కె వి ఎన్ శశికళ, సేనాపతి అప్పారావు, కిరణ్ రాజు, జగన్నాధ రెడ్డి, బి.రాధ, అంబటి శైలేష్, ఏం. సునీల్, దుప్పల పూడి శ్రీను, దివ్య కళ, కె వి బాబా, కర్రీ రామ రెడ్డి, వార్డు అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శివ పంచాయతన సప్తాహ్నిక రుద్ర యాగం

### - పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దంపతులు



**శృంగవరపు కోట, మే 18(మనసులో మాట ):** జామి మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ స్వర్ణాకర్షణ రాజరాజేశ్వరి సహిత త్రిపురాంతక, జనార్ధన వేణుగోపాల స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో లోకకల్యాణార్థం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శివ పంచాయతన సప్తాహ్నిక రుద్ర యాగం ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవంలో గౌరవ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి తన భర్తతో కలిసి పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణాహుతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే దంపతులు కూర్చుని సంప్రదాయబద్ధంగా మొక్కులు తీర్చుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ.. హరిహరాదుల కొలువైన ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలో లోకకల్యాణం కోసం, నియోజకవర్గ ప్రజల సుభిక్షం కోసం ఇలాంటి మహత్తర యాగం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని తాము ప్రత్యేకంగా ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. అనంతరం, యాగా నిర్వహణ కోసం తమ వంతు సహాయంగా రూ. 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందించి, దుశ్శాలువతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామ్ ప్రసాద్,-ూవీజ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, జామి మండల పార్టీ అధ్యక్షుడు వర్రి రమణ, అల్లాడ ఎర్ని బాబు (పెద్దా), సూరెడ్డి ఝాన్సీ, వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, జామి తెలుగు యువత అధ్యక్షుడు రాయవరపు శంకర్, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్ నాయుడు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# అప్పుడు పేదల కోసం, ఇప్పుడు ధనవంతుల కోసం..

### ప్రజల సొమ్ము కార్పొరేట్ పెత్తనం... - పేద విద్యార్థులకు అందని బ్యాట్మెంటన్ శిక్షణ..



**విశాఖపట్నం, మనసులోమాట,మే 18:** పేద క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ అందించే సదుద్దేశంతో ఎనిమిదేళ్ల క్రితం ప్రజల సొమ్ముతో నిర్మించిన ఇండోర్ స్టేడియం నేడు కార్పొరేట్ శక్తుల గుప్పెట్లోకి వెళ్ళి పోయింది. అందరికీ అందుబాటులో ఇండోర్ స్టేడియం అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో అధికారులు విఫలమయ్యారు. ఈ క్రమంలోనే ఆదివారం కార్పొరేట్ విద్యాసంస్థల క్రీడాకారులతో ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ అభివృద్ధి పనులు ఘనంగా ప్రారంభమవ్వడం విశేషం. ఈ తరుణంలో స్థానిక 2వ వార్డు కుమ్మరపాలెం ప్రాంతంలో జీవీఎంసీ ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ అభివృద్ధి పనులను ఘనంగా టిడిపి యువనేత గంట రవితేజ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఇండోర్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు బ్యాట్మెంటన్ కోర్టులను ఆవిష్కరించారు. ఈ క్రమంలో ఇండోర్ స్టేడియంలోకి కార్పొరేట్ విద్యార్థులకు మాత్రమే శిక్షణ ఇస్తున్నారని ప్రభుత్వ పాతశాల విద్యార్థులకు ప్రవేశం లేదనే విషయాన్ని స్థానికులు

గంటా రవితేజ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రవితేజ దీనిపై మాట్లాడుతూ ఇందులో అందరూ శిక్షణ పొందవచ్చు అని, పేద ధనిక తారతమ్యాలు లేకుండా ఆసక్తి, ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థి ఈ శిక్షణకు అర్హులన్నారు. పేద విద్యార్థులకు ఫీజులో రాయితీ ఉంటుందని తెలిపారు. ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ అభివృద్ధి పనులకు దాతలు సుమారు రూ.16 లక్షలు విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇదిలా ఉండగా భీమిలి ప్రాంతంలో ఉంటున్న ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు ఇండోర్ స్టేడియంలో ఆటలను ఆడి ప్రభుత్వానికి పేరు తెస్తారని 2018లో ఇప్పటి, అప్పటి మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చి నిర్మించడం జరిగింది. అది కాలక్రమేణ కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థుల కోసమే అన్నట్టుగా ఇండోర్ స్టేడియం మారిపోయింది. ప్రభుత్వ విద్యా సంస్థల క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన ఈ బ్యాట్మెంటన్ శిక్షణ పేద వర్గానికి అందని ద్రాక్ష వలె ఉంటుందా, లేక కార్పొరేట్స్ విద్యా సంస్థల కోసమే ఇక్కడ శిక్షణను నిర్వాహకులు అందిస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

# డీజిల్ పెట్రోల్ ధరల పెంపుపై బగ్గు మన్న వైకాపా శ్రేణులు

### సామాన్య మానవుడు బ్రతికేదెలా....? - కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్



మల్కాపురం: మే 18( మనసులో మాట) కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న ఆర్థిక భారాన్ని నిరసనగా పశ్చిమ నియోజకవర్గం లో వైసీపీ శ్రేణుల నిరసన సెగలు వెళ్ళు వెత్తాయి. దీనిలో భాగంగానే పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు మల్ల విజయప్రసాద్ నేత్వంలో, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, నిరసన ర్యాలీని చేపట్టడం జరిగింది. ముందుగా మాజీ శాసనసభలు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్, పార్టీ పరిశీలకులు జహీర్ అహ్మద్ మాజీ కార్పొరేటర్లు వార్డ్ అధ్యక్షులు సీనియర్ నాయకులను కలుపుకొని గాజువాక డిపో వద్ద నుంచి నిరసన ర్యాలీగా ములగాడ తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి అదనపు తాసిల్దార్ డి. రమా కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ రేట్లు విపరీతంగా ఉన్నాయని మేము అధికారంలోకి వస్తే తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు పెట్రోల్ రేట్లు మరింత పెరిగిన ఎక్ఛేంజ్ సుంకం కూడా తగ్గించకుండా వాహనదారులపై అధిక భారం వేస్తున్నారని, దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో డీజిల్ పెట్రోల్ ధరలు మరింత అధికంగా ఉన్నాయని, డీజిల్, పెట్రోల్, ధరలు పెంపుతో రవాణా రంగం పై మరింత ఖర్చులు పెరిగి దీంతో నిత్యవసర వస్తువులు ధరలు మరింత అధికమవుతున్నాయని, ఈ భారం అంతా సామాన్య మానవులపై పడుతుందని, ప్రభుత్వం వెంటనే ఎక్సేంజ్ సుంకం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.